Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, జూలై 27, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. నలుగురు మావోలు మృతి



ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటన స్థలం నుంచి భారీగా ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. బీజాపూర్ జిల్లాలోని సౌత్ వెస్ట్ రీజియన్‌లో మావోయిస్టుల కోసం భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. కాగా, జూలై 18న భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో భద్రతా బలగాలకు ఎదురుపడ్డ మావోయిస్టులు ఎదురు కాల్పులు జరపడానికి యత్నించారు. అబుజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు.



## రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదు

::: హరీష్‌రావు



## కాంగ్రెస్ కులగణన బూటకం

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు



## ఈసీ పక్షపాత అంపైరింగ్: రాహుల్



## చంద్రబాబుకు రేవంత్ పెద్ద కోవర్టు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్ : బనకచర్ల పేరుతో గోదావరి జలాలను తెలంగాణకు శాశ్వతంగా దూ రం చేసే కుట్రను చంద్రబాబు, రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. తెలంగాణ జల హక్కులకు పిండం పెట్టే ఆ కుట్రను ఆపడానికి కెసిఆర్ ఉన్నాడన్న సం గతిని చంద్రబాబు మర్చిపోవద్దని హెచ్చరించారు. మల్లాపూర్‌లోని వివిఎన్ఆర్ గార్డెన్స్‌లో శనివారం జరిగిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం(బిఆర్ఎస్‌వి) రాష్ట్ర స్థాయి సదస్సులో కెటిఆర్, మాజీ మంత్రులు, హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి తదితరలు హాజరై బనకచర్లతో తెలంగాణ రాష్ట్రానికి జరిగే

(మిగతా 2వ పేజీలో)

# జైపాల్‌రెడ్డి చొరవతోనే ప్రత్యేక రాష్ట్రం

### చర్చ లేకుండా బిల్లు ఆమోదం పొందడంలో కీలక పాత్ర

### దేశంలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన నేత

### 'జైపాల్‌రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన నాయకుడు మాజీ కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చూపిన చొరవే కారణమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యార్థి నాయకుడిగా, ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్రమంత్రిగా వివిధ హోదాల్లో పనిచేసిన జైపాల్‌రెడ్డి దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హైయ్యర్ ఎడ్యుకేషన్, కేపిటల్ ఫౌండేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో.. రచయిత, ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి 'ఎస్.జైపాల్‌రెడ్డి డెమోక్రసీ అవార్డు'ను ప్రదానం చేసిన అనంతరం సీఎం ప్రసంగించారు.

**తెలంగాణలో పీవీ తర్వాత జైపాల్‌రెడ్డే..**

జైపాల్‌రెడ్డి పాత్ర లేకపోతే ఇవాళ ప్రత్యేక రాష్ట్రం వచ్చేదే కాదని రేవంత్‌రెడ్డి చెప్పారు. చర్చ లేకుండానే పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం పొందేలా ఆయన ప్రత్యేక పాత్ర పోషించారని, జైపాల్‌రెడ్డి చొరవతోనే తెలంగాణ ఏర్పాటు చేశామని సోనియాగాంధీ కూడా ఒక సందర్భంలో తనతో చెప్పారని తెలిపారు. కాంగ్రెస్‌ను వీడినా, తిరిగి కాంగ్రెస్‌లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప.. పదవుల కోసం

(మిగతా 2వ పేజీలో)





### సింగపూర్ లో 5 రోజుల పాటు

## సీఎం చంద్రబాబు బృందం పర్యటన

### సింగపూర్ ను అత్యంత విలువైన భాగస్వామిగా పేర్కొన్న చంద్రబాబు

### బ్రాండ్ ఏపీని ప్రోత్సహించడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని ఆశాభావం

ఏపీకి పెట్టుబడుల రాబట్టడమే ప్రధాన లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం నేడు సింగపూర్ వెళుతోంది. ఈ పర్యటన ఐదు రోజుల పాటు సాగనుంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో

(మిగతా 2వ పేజీలో)



## మేడిగడ్డకు 3.41 లక్షల క్యూసెక్కుల వరద

### త్రివేణి సంగమం వద్ద పుష్కరఘాట్లను తాకిన నీరు

దోమలపెంట: మహారాష్ట్ర, తెలంగాణలో కురుస్తున్న వర్షాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద ప్రాణహిత వరద తాకిడితో గోదావరికి ప్రవాహం పెరుగుతోంది. శనివారం పుష్కరఘాట్లను తాకు తూ నీటిమట్టం దిగువకు ప్రవహించింది. దీంతో కాళేశ్వరం వద్ద 8.700 మీటర్ల ఎత్తులో నీటిమట్టం ప్రవహిస్తోంది. దిగువన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బరాజ్‌కి వరదనీరు చేరి 3.41 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో తరలిరాగా, మొత్తం 85 గేట్లు ఎత్తి అదేస్థాయిలో వరద నీటిని ఔట్‌ఫ్లో రూపంలో దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా, మేడిగడ్డ బరాజ్ వంతెన మీదుగా భారీ వాహనాలు రాకుండా ఇరిగేషన్‌శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్య లు తీసుకున్నారు. వరద తాకిడి

(మిగతా 2వ పేజీలో)

## టీచర్ల పదోన్నతులకు గ్రీన్‌సిగ్నల్



హైదరాబాద్ : రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపిం ది. ఉపాధ్యాయులకు సంబంధించిన పదోన్నతుల ద స్త్రంపై శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతకం చేసినట్లు సమాచారం. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయు లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివి ధ సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్ ఖాళీల్లో ప్రమోషన్లు ఉ పాధ్యాయులకు పదోన్నతులు లభించనున్నాయి. రెం డు మూడు రోజుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన షెడ్యూలు విడుదలయ్యే అవకాశం ఉంది.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది. స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి రావాల్సి ఉంది. గతేడాది సుమారు 1500 మంది స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పించగా, వివిధ కారణాల వల్ల మల్టీజోన్-2లో పోస్టులు మిగిలిపోయాయి. అలాగే పదవీ విరమణ వల్ల సుమారు

(మిగతా 2వ పేజీలో)



## మాల్దీవుల అభివృద్ధికి భారత్ సహకారం

### ::: ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ

మాలె: మాల్దీవులతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకొనేందుకు కట్టుబడి ఉన్నామని భారత ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను కొత్త శిఖరాలకు చేర్చడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. మాల్దీవుల సర్వతోముఖాభివృద్ధికి సహకారం కొనసాగిస్తామని ప్రకటించారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షల సాకారానికి తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందని హామీ ఇచ్చారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శనివారం మాల్దీవుల ఉపాధ్యక్షుడు ఉజ్ హుస్సేన్ మొహమ్మద్ లతీఫ్‌తోపాటు పలువురు ముఖ్య నాయకులను కలుసుకున్నారు. మౌలిక సదుపాయాలు, టెక్నాలజీ, ఇంధనం, వాతావరణ మార్పుల నియంత్రణ సహా పలు కీలక రంగాల్లో పరస్పర సహకారంపై లతీఫ్‌తో చర్చించారు.

**మాల్దీవుల స్వాతంత్ర్య దినోత్సవంలో మోదీ**

ప్రధాని మోదీ మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రిపబ్లిక్ స్క్వే ర్‌లో 50 నిమిషాలపాటు ఈ వేడుకలు జరిగాయి. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతోపాటు భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మిలటరీ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.

వాయిస్ టుడే

ఆదివారం,
జూలై 27, 2025

# చంద్రబాబుకు రేవంత్ పెద్ద కోవర్టు



నష్టాన్ని వివరించా రు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, తెలంగాణ జలాలు మనకు కాకుండా చేసే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గద్ద పాత్రను పోషిస్తుందని విమర్శించారు. సముద్రంలో కలిసే 3000 టిఎంసిల గో దావరి మిగులు జలాల్లో 950 టిఎంసిలను దామాషా ప్రకారం తెలంగాణకు కేటాయించిన తర్వాత ఎపిలో ఏ ప్రాజెక్టు కట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని తెలిపారు. అలాగే 1486 టిఎంసిల గోదావరి నికరజలాల్లో 968 టిఎంసిలను తెలంగాణకు ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ గొంతు కోస్తుంటే చూస్తూ ఊరుకోవడానికి బిఆర్ఎస్ సిద్ధంగా లేదని హెచ్చరించారు. కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు నాయుడు కలిసి తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పతాక అయిన బిఆర్ఎస్‌ను లేకుండా చేయాలనుకుంటున్నారని ఆరోపించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లు మాట్లాడడానికి కూడా భయపడ్డ తెలంగాణ వ్యతిరేకులు రేవంత్ రెడ్డి సిఎం కాగానే విర్రవీగుతూ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొహబ్బత్ కా దుకాణ్ అంటూ రాజ్యాంగం పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీకి తెలంగాణలో రేవంత్ రెడ్డి సాగిస్తున్న విధ్వంసక పాలన కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణలోని ప్రతీ వర్గాన్ని మోసం చేసిన కాంగ్రెస్ అరాచకాలపై బిఆర్ఎస్ పోరాడితేనే మూసీ ప్రక్షాళన, లగచర్ల, కంచె గచ్చిబౌలి అక్రమాలు ఆగాయని తెలిపారు.

### మిత్తితో సహా చెల్లిస్తాం%%పోలీసులకు కెటిఆర్ హెచ్చరిక

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థఘోరంగా తయారైందని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న రేవంత్ రెడ్డి కట్టు బానిసలైన పోలీసు అధికారుల పేర్లు రాసుకుని అధికారంలోకి వచ్చాక మిత్తీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఎవరూ సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టు బానిసలుగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బిఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. కెసిఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే%%% రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని, సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని కెటిఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు.

### తెలంగాణపై కుట్రలు చేసేది కాంగ్రెస్, బిజెపి, టిడిపి పార్టీలే : హరీష్

ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్‌ను తలుచుకోకుండా సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగం ఉండదని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. బిఆర్ఎస్‌వి రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఏనాడు జై తెలంగాణ అనని వ్యక్తి రేవంత్ రెడ్డి అని,ఇప్పుడు జై డిల్లీ, జై సోనియా, జై మోదీ అంటున్నాడని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా పారిపోయింది కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులపై తుపాకీ పెట్టి రైఫిల్ రెడ్డిగా ఆయన మిగిలిపోయారని ధ్వజమెత్తారు. తెలంగాణ ద్రోహుల చరిత్ర రాస్తే చంద్రబాబు పేరు మొదలు ఆ తర్వాత రేవంత్ పేరు వస్తుందని అన్నారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం పట్ల ఓ విజనరీ ఉన్న నాయకుడు అని వ్యాఖ్యానించారు. నీళ్లు, నిధులు, నియామకాలనే ఉద్యమ ట్యాగ్ లైన్‌తో గోదావరి, కృష్ణా జలాలను బీడు భూములకు మళ్లించిన అపర భగీరథుడు తమ కెసిఆర్ అని పేర్కొన్నారు. కానీ, ప్రస్తుతం నీళ్లు ఆంధ్రాకు, నిధులు రాహుల్ గాంధీకి వెళ్తున్నాయని విమర్శించారు. బిజెపి, కాంగ్రెస్,టిడిపి పార్టీలు కలిసి తెలంగాణపై కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. నీటి దోపిడీపై ఆ కుట్రలను బద్దలు కొట్టాలని హరీష్ రావు అన్నారు.

# మేడిగడ్డకు 3.41 లక్షల క్యూసెక్కుల వరద

పెరిగిన నేపథ్యంలో మహారాష్ట్ర మీదుగా తెలంగాణలోకి బరాజ్‌పై వంతెన ద్వారా రాకుండా గేటును వెల్డింగ్ చేశారు.

### సమ్మక్క సాగర్‌కు 5,28,450 క్యూసెక్కుల నీరు

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద ఉన్న సమ్మక్కసాగర్ బరాజ్‌లోకి భారీగా వరద నీరు చేరుతోంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతంలోని వాగులు, ఒర్రెలు, చెరువుల నుంచి గోదావరిలోకి వరదనీరు వస్తోంది. దీంతో మేడిగడ్డ, సరస్వతి బరాజ్ నుంచి వరదనీరు సమ్మక్క సాగర్ బరాజ్‌లోకి చేరుతోంది. శనివారం ఎగువ నుంచి 5,28,450 క్యూసెక్కుల నీరు వచ్చింది. దీంతో బరాజ్ వద్ద 59 గేట్లలో 44 గేట్లను ఎత్తి 5,65,100 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం బరాజ్ వద్ద నీటి మట్టం 83 మీటర్లకు 80.05 మీటర్లు కొనసాగుతోంది. బరాజ్‌త సామర్థ్యం 6.94 టీఎంసీలు కాగా ప్రస్తుతం 4.22 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

### శ్రీశైలంకు కొనసాగుతున్న ప్రవాహం

జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి ప్రవాహం కొనసాగుతోంది. శనివారం రాత్రి 7 గంటలకు జూరాల స్పిల్‌వే ద్వారా 35,820 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి చేస్తూ 34,286, సుంకేసుల నుంచి 31,928 మొత్తం 1,02,034 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తి స్పిల్‌వే ద్వారా 53,764 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎడమగట్టు భూగర్భ కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 35,315, ఏపీ జెన్‌కో



పరిధిలోని కుడిగట్టు కేంద్రంలో ఉత్పత్తి చేస్తూ 30,929 మొత్తం 66,244 క్యూసెక్కుల నీటిని అదనంగా సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 882.4 అడుగుల నీటిమట్టం వద్ద 201.1205 టీఎంసీల నీటి నిల్వ ఉంది.

# టీచర్ల పదోన్నతులకు గ్రీన్‌సిగ్నల్


750 గెజిటెడ్ హెచ్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి ఇచ్చి ఈ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుంది. కొంతకాలంగా ఉపాధ్యాయులు దీనికోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఫైల్ క్లియర్ అయ్యింది. అదేవిధంగా గెజిటెడ్ హెచ్ఎం పదోన్నతులతో ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ఎస్‌జిటిలతో భర్తీ చేయనున్నారు. డిఎస్‌సి -2012 తర్వాత పీఈటీ, భాష పండితులకు కూడా అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది. వీరు దాదాపు 800 మంది ఉన్నారు. వారి పదోన్నతికి కూడా ప్రభుత్వం అనుమతించినట్లు సమాచారం. జూన్ 30 వరకు ఉన్న ఖాళీలను పరిగణలోకి తీసుకుని పదోన్నతుల ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిసింది. ఇప్పటికే చాలా పాఠశాలల్లో రెగ్యులర్ హెచ్ఎంలు లేకపోవడం వల్ల.. ఈ కొరత తీర్చేందుకు ప్రభుత్వం వేగంగా టీచర్లు పదోన్నతుల ప్రక్రియను పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

### మరో 790 ప్రభుత్వ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మరో 790 ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే 210 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు కొనసాగుతుండగా, తాజాగా మరికొన్ని సర్కారు బడుల్లో ప్రీ ప్రైమరీ ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో మొత్తం 1000 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా ప్రైవేట్ స్కూళ్లలో నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్ల వయసు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారని, దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం సర్కారు బడుల్లో ప్రైమరీ ప్రైమరీ ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతుల నిర్వహణకు మార్గదర్శకాలు జారీ చేసింది.

### నాలుగేళ్ల వయసులో అడ్మిషన్

వచ్చే విద్యాసంవత్సరం ఒకటో తరగతిలో ప్రవేశం పొందే విద్యార్థులకు సర్కారు బడుల్లో నిర్వహించే ప్రీ ప్రైమరీ తరగతుల్లో ప్రవేశం కల్పిస్తారు. ప్రస్తుతం ఐదేళ్లు నిండిన పిల్లలకు ఒకటో తరగతిలో ప్రవేశం కల్పిస్తుండగా, ప్రీ ప్రైమరీలో నాలుగేళ్లు నిండిన పిల్లలకు ప్రవేశాలు ఇవ్వనున్నారు. పాఠశాల విద్యాశాఖ, మహిళా సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖ సమన్వయంతో ప్రై ప్రైమరీ స్కూళ్లు కొనసాగనున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు ఒక తరగతి గదిని ప్రత్యేకంగా ప్రీ ప్రైమరీకి కేటాయించాలని మార్గదర్శకాలలో పేర్కొన్నారు. ప్రీ ప్రైమరీ తరగతి గదిని చైల్డ్ ఫ్రెండ్లీ ఫర్నీచర్, వెంటిలేషన్ ఉండేలా చూడటంతోపాటు ఆ క్లాస్‌ను పిల్లలు సురక్షింగా ఉండేలా సుందరంగా అలంకరించాలని తెలిపారు.



# నేడు కూడా ఢిల్లీలోని ఏపీ భవన్ లో 'హరిహర వీరమల్లు' ప్రదర్శన

**ఏపీ భవన్ లో రెండు రోజుల పాటు హరి హర వీరమల్లు చిత్ర ప్రదర్శన**

**నిన్న రాత్రి మొదటి షోకు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరవ్వడంతో పూర్తిగా నిండిపోయిన ఆడిటోరియం**

**ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నటించిన పాన్ ఇండియా మూవీ హరి హర వీరమల్లు**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన పాన్ ఇండియా మూవీ 'హరి హర వీరమల్లు' ఈ నెల 24న విడుదలైంది. ఈ చిత్రం భారీ ఓపెనింగ్స్‌తో పాటు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనలు అందుకుంది. ఈ నేపథ్యంలో, దేశ రాజధాని ఢిల్లీలో స్థిరపడిన తెలుగు వారికి ఈ చిత్రాన్ని చేరువ చేసేందుకు ఢిల్లీలోని ఏపీ భవన్‌లో రెండు రోజుల పాటు ప్రదర్శించనున్నారు. నిన్న రాత్రి 7 గంటలకు జరిగిన మొదటి షోకు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరవ్వడంతో ఆడిటోరియం పూర్తిగా నిండిపోయింది. ఈరోజు (ఆదివారం) కూడా రెండు షోలను ప్రదర్శించనున్నారు. ఢిల్లీలో విధుల్లో ఉన్న తెలుగు అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న తెలుగు ప్రజల కోసం ఏపీ భవన్‌లో ఈ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. వారాంతపు సెలవు దినాలైన శని, ఆదివారాల్లో ఏపీ భవన్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ విషయాన్ని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ ప్రకటించారు. రోజుకు రెండు షోలు ప్రదర్శిస్తున్నట్లు ఆయన వివరించారు.

# జైపాల్‌రెడ్డి చొరవతోనే ప్రత్యేక రాష్ట్రం



ఆయన ఎన్నడూ పార్టీలు మారలేదని చెప్పారు. పెట్రోలియం శాఖ మంత్రిగా దేశానికి ఎంతో సేవ చేశారని, సమాచార శాఖ మంత్రిగా ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారని గుర్తు చేశారు. పార్లమెంటులో రాణించిన వాజ్‌పేయి మొదలుకుని అనేకమంది మేధావుల్లో ఎవరితోనూ జైపాల్‌రెడ్డికి వ్యక్తిగత వైరం లేదని, చివరి శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో పీవీ నరసింహారావు తర్వాత అంత పేరు తెచ్చుకున్న నాయకుడు జైపాల్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. దేశ రాజకీయాల్లో జైపాల్‌రెడ్డి ఒక నిలువెత్తు శిఖరం అని, పీవీ, జైపాల్‌రెడ్డి లాంటి వారి స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని చెప్పారు.

### ఇప్పుడంతా స్విగ్గీ పాలిటిక్స్

పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపైనే జైపాల్‌రెడ్డి ఎక్కువ ఆలోచించేవారని, రాజకీయాలలో ధన ప్రవాహం తగ్గించాలని ప్రయత్నించారని రేవంత్ చెప్పారు. అయితే నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని, దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి మేనేజ్‌మెంట్ పాలిటిక్స్ వచ్చాయని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని, యూనివర్సిటీల్లో విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా 'భారత్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ముందున్న సవాళ్లు'అనే అంశంపై రాజ్యసభ సభ్యుడు శస్మిత్ పాత్రా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ వీసీ ప్రొఫెసర్ ఎల్.ఎస్.గణేశ్, కేపిటల్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కె.పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి అవార్డులను ప్రదానం చేశారు.

# రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదు ::: హరీష్‌రావు

హైదరాబాద్: సిఎం రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా మాజీ సిఎం కెసిఆర్ గుర్తుకు వస్తున్నారని మాజీ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. గోదావరి-బనకచర్లకు కలిగే నష్టంపై బిఆర్ఎస్వీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ సందర్భంగా హరీష్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదని, రేవంత్ ఎక్కడ మాట్లాడినా కెసిఆర్ పేరును ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని, రేవంత్ రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు.. నిధులు ఢిల్లీకి పంపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు నాయుడు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, కృష్ణా, గోదావరి జిల్లాల్లో వాటాను కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. గురుశిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తానని హరీష్ రావు పేర్కొన్నారు.

# ఈసీ పక్షపాత అంపైరింగ్: రాహుల్

ఆనంద్: ఎన్నికల సంఘం పక్షపాత వైఖరి ప్రదర్శిస్తోందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పక్షపాత ఎంపైర్‌గా పనిచేస్తోందని క్రికెట్ పరిభాషలో మండిపడ్డారు. 2017లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడానికి ఎన్నికల సంఘమే కారణమని విమర్శించారు. అప్పట్లో తప్పుడు ఓటర్ల జాబితాను ఈసీ రూపొందించిందని ఆక్షేపించారు. క్రికెట్‌లో మనం తప్పులు చేయకపోయినా పదేపదే ఔట్ అవుతున్నామంటే అందుకు అంపైర్ పక్షపాత వైఖరే కారణమవుతుందని చెప్పారు. శనివారం గుజరాత్‌లోని ఆనంద్ పట్టణంలో 'సంఘటన్ సుజన్ అభియాన్'లో రాహుల్ పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. దేశాన్ని ఒక దేవాలయంగా అభివర్ణించారు. అక్కడికి ఎవరైనా వచ్చి ప్రార్థనలు, పూజలు చేసుకోవచ్చని చెప్పారు. కానీ, ప్రసాదం ఎవరికి దక్కాలన్నది బీజేపీ%-%ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తున్నాయని ఆక్షేపించారు. గుజరాత్‌లో అధికార బీజేపీని కచ్చితంగా ఓడించాలని, అందుకోసం ఇప్పటి నుంచే కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. గుజరాత్‌లో ఆ పార్టీని మట్టికరిపిస్తే కాంగ్రెస్‌కు ఇక తిరుగుండదని తేల్చిచెప్పారు. బీజేపీని గుజరాత్‌లో ఓడిస్తే ఎక్కడైనా ఓడించడం సులభమేనని సూచించారు. 'మిషన్ 2027'రోడ్‌మ్యాప్‌పై ఈ కార్యక్రమంలో చర్చించారు.

# 'కాంగ్రెస్ కులగణన బూటకం'

మహబూబ్‌నగర్: కాంగ్రెస్ చేపట్టిన కులగణన బూటకమని విమర్శించారు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అనేది బీసీలను మోసం చేయటమేనన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమన్నారాయన. ఈ రోజు(శనివారం, జూలై 26) మహబూబ్‌నగర్‌లో పర్యటించిన రాంచందర్‌రావు.. గతంలో ఎమ్మెల్సీగా గెలిపించిన పాలమూరు ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. పాలమూరు నుంచి ఇంకా వలసలు తగ్గడం లేదని, సీఎం రేవంత్‌రెడ్డి దీనిపై దృష్టి సారించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు,. రేవంత్‌రెడ్డికి ఢిల్లీ తిరగటమే సరిపోయిందంటూ ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో పాలమూరు బీజేపీకి అడ్డాగా మారబోతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంత పెద్ద నాయకుడైనా పార్టీనే సుప్రీం అని ఆయన స్పష్టం చేశారు.

# సింగపూర్ లో 5 రోజుల పాటు సీఎం చంద్రబాబు బృందం పర్యటన

స్పందించారు. ఈ రాత్రికి సింగపూర్ వెళుతున్నామని వెల్లడించారు. అభివృద్ధిలో తమకు అత్యంత విలువైన భాగస్వామి, శక్తిమంతమైన తెలుగు సమాజానికి నెలవుగా ఉన్న దేశం సింగపూర్ అని కొనియాడారు. "రేపు సింగపూర్ మంత్రులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, తెలుగు డయాస్పొరా సభ్యులను కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో సింగపూర్ ఒక కీలక భాగస్వామిగా ఉంది. ఆసియాలో అత్యంత అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా, దార్శనిక దేశంగా సింగపూర్ వర్ధిల్లుతోంది. లోతైన సహకారం దిశగా విలువైన అవకాశాలను అందిస్తుంది. మా విశ్వసనీయ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, అంతర్జాతీయ వేదికపై బ్రాండ్ ఏపీని ప్రోత్సహించడానికి, నూతన ప్రగతిశీల విధానాలను చాటిచెప్పడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని భావిస్తున్నాం. అంతేకాదు, సమ్మిళిత వృద్ధి దిశగా శాశ్వత సహకారాలను నెలకొల్పేందుకు ఇదొక అవకాశం" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా, సింగపూర్ పర్యటనకు సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్, ఉన్నతాధికారులు కూడా వెళుతున్నారు.

# జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న ముఠా అరెస్ట్

## 17 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



శేరిలింగంపల్లి, జూలై 26(వాయిస్ టుడే): జల్సాలకు అలవాటుపడి డబ్బు కోసం బైకు దొంగలుగా మారిన ముఠాను అరెస్టు చేసిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ పోలీసులు ఏడుగురు దొంగల ముఠా లో ఐదుగురిని అదుపులోకి తీసుకోగా సోహిల్ అలీ, కేస్మాత్ అలీ లు పరారయ్యారు.వారి వద్ద నుండి 17 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం దొంగల ముఠాను రిమాండ్ కు తరలించారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ శివప్రసాద్, డిఐ రమేష్ నాయుడు తో కలిసి ఏసీపీ శ్రీనివాస్ కుమార్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

బాన్సువాడకు చెందిన షేక్ సోహైల్ (20) డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన షేక్ అహ్మద్( 24),సల్మాన్ ఖాన్ (20 ) మైనర్లు షేక్ అర్మాన్ చౌస్ (17),అల్మాస్ షేక్ (17) సోహైల్ అలీ, కేస్మాత్ అలీ జల్సాలకు అలవాటు పడ్డారు. వీరంతా డబ్బు కోసం ముఠాగా ఏర్పడి రాత్రి వేళలో కాలనీ లోని ఇళ్ళముందు,మెయిన్ రోడ్ల పక్కన పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగలించి బాన్సువాడా పరిసర ప్రాంతాలలో విక్రయించేవారు. వచ్చిన డబ్బులతో జల్సాల కోసం ఖర్చు పెట్టేవారు. ప్రధాన నిందితుడు షేక్ షోహేల్ పై కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆరు కేసులు ఉన్నాయి. ఈ క్రమంలో జైలు శిక్ష కూడా అనుభవించాడు. జైలుకు వెళ్లినా కూడా తీరు మార్చుకోకుండా దొంగతనాలకు పాల్పడుతూనే ఉన్నాడు. బాన్సువాడ ప్రాంతంలోని మైనర్ల తో గ్యాంగ్ ను ఏర్పాటు చేసుకొని సైబరాబాద్,రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్నారు.వీరిపై మూడు కమిషనరేట్ పరిధిలోని అసిఫ్ నగర్, ఎల్బి నగర్, పటాన్చెరు, మియాపూర్, కెపిహెచ్బి , చందానగర్, రామచంద్రపురం, గోల్కొండ పోలీస్ స్టేషన్ల మొత్తం పది కేసులు ఉన్నాయి.

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మయూరి నగర్ కు చెందిన ఉమశంకర్, ఏప్రిల్ 5న రాత్రి తన ఇంటి ముందు రాయల్ ఎంఫీల్డ్ బైక్ ను పార్కింగ్ చేసి పడుకున్నాడు. మరుసటి రోజు ఉదయం లేచి చూడగా ఇంటి ముందు వాహనము కనిపించకపోవడంతో ఉమశంకర్ మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఇంటి ముందు పార్క్ చేసిన తన రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ కనిపించడం లేదని పిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేపట్టారు. ధర్యాప్తులో భాగంగా అదుపులోకి తీసుకున్న ముఠాను విచారించాగా నేరం అంగీకరించినట్లుగా పోలీసులు తెలిపారు.



## విద్యార్థులకు లయన్స్ క్లబ్ చేయూత

శేరిలింగంపల్లి, జులై 26(వాయిస్ టుడే): విద్యార్థుల చదువుకు సమాజం కూడా మద్దతు ఇవ్వాలని,విద్యార్థులు విద్యా పట్ల ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగాలని లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చందానగర్ హుడా కాలనీలో బీటెక్ విద్యార్థిని మనీషాతో పాటు నలుగురు విద్యార్థులకు క్లబ్ సభ్యులు 75,000 వేల రూపాయలు అందచేశారు. ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ తమ క్లబ్ ద్వారా విద్యలో రాణిస్తున్న విద్యార్థులకు చేయూత అందచేస్తున్నట్లు తెలిపారు. పేదరికం కారణంగా చదువుకు దూరం అవుతున్న విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి విద్యను అభ్యసించేలా చూడాల్సిన బాధ్యత సమాజంపై ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు బర్క మల్లేష్, బసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, చుక్కపల్లి సాంబశివ రావు, గాలి కృష్ణ, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, సింగ దాసరి రాజశేఖర్ తో పాటు తల్లితండ్రులు కార్యక్రమంలో ఉన్నారు.



## ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ ఆర్.పుష్ప.

శేరిలింగంపల్లి, జూలై 26(వాయిస్ టుడే): నల్లగండ్ల, సిటిజన్ హాస్పిటల్ ఆసుపత్రి ని శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ ఆర్.పుష్ప ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రాష్ట్ర బృందంతో కలిసి ఆసుపత్రి లోని పడకలు సంఖ్య, సిబ్బంది వివరాలు, ఫైర్ సేఫ్టీ, బయోమెడికల్ వెస్ట్, పీసీపీన్ డిటి, వంటి

వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్వహించడానికి కావలసిన అన్ని అనుమతి పత్రలను క్షణ్ణంముగా పరిశీలించారు. అసుపత్రి లో ధరల పట్టిక, పొగత్రాగరాదు అనే సూచిక బోర్డులను రెండు భాషల్లో తక్షణమే ఏర్పాటు చేయాలనీ వైద్య అధికారులు ఆదేశించారు. ఈ తనిఖీల్లో రాష్ట్ర కార్యాలయ సిఈఎ టాస్క్ ఫోర్స్ అధికారులు సునీల్ రాజ్ , తుమ్మల వెంకట్ రామ్ రెడ్డి , కే.నిరంజన్ రావు , రామ వాణి తదితరులు పాలుగోన్నారు.

## బాలానగర్ సబ్ పరిధిలో ఎడతెరిపిలేని వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బాలానగర్ సీఐ నర్సింహా రాజు



కూకట్‌పల్లి, జులై 26(వాయిస్ టుడే): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ సబ్ డివిజన్ ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు సూచించారు. మరో 48 గంటలు వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినట్లు అయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో వర్షాల కారణంగా ఎక్కడైనా వరదలు సంభవించే సమయంలో ప్రజలకు ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందించడానికి బాలానగర్ పోలీస్ బృందం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, కరెంట్ పోల్స్, మాన్ హోల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు.

ఈ మేరకు పౌర సమాజం అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం బాలానగర్ పిఎస్ నంబర్: 8712663209 కు కాల్ చేయవచ్చని, వెంటనే పోలీస్ యంత్రాంగం స్పందించి సహాయం అందిస్తుందని సీఐ నర్సింహా రాజు ప్రకటనలో వివరించారు. అంతేకాక సెక్టార్ I ఎస్ఐ వినోద్ - 8712554136, సెక్టార్ II హాజీ మియా - 8712663384, సెక్టార్ III&IV సరితా పటేల్ రెడ్డి - 8712663201, హైడ్రా కంట్రోల్ రూమ్ 040-29555500, 8712663209, 9000113667 or the ఐసీసీసీ కంట్రోల్ రూమ్ 8712674000 నెంబర్ లకు అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం సంప్రదించవచ్చని, బాలానగర్ పిఎస్ నందు ఏర్పాటు చేసిన నెంబర్ 24 గంటలు పనిచేస్తుందని, ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ నర్సింహా రాజు మరోసారి విజ్ఞప్తి చేశారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఎరుకల జాతిని అభివృద్ధి చేయాలి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదివాసి ఎరుకలకు స్థానం కల్పించాలి

### తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు

సికింద్రాబాద్, జూలై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక ఆదివాసి ఎరుకల జాతి విద్య ఉద్యోగ ఉపాధి ఆర్థిక సామాజికంగా రంగాల్లో వెనుకబడి ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఎరుకల జాతిని అభివృద్ధి చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు కోరారు. శనివారం లోయర్ ట్యాంక్ బండ్ లో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం అమలైన రోజు నుండి నేటి వరకు లంబాడా కోయ గోండు తెగలు మాత్రమే అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ అవకాశాలు కల్పిస్తున్నాయని, తద్వారా ఎన్నికైన ఈ తెగలకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు ఆదివాసి ఎరుకల జాతిని పట్టించుకోవడం లేదని, వారి తెగలు మాత్రమే రాజకీయంగా అభివృద్ధి చెందుతున్నాయని, ఎరుకల జాతిని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డుపై నీరును మోటార్ సాయంతో క్లియర్ చేస్తున్న పనుల పర్యవేక్షణ

### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



కూకట్ పల్లి, జులై 26(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్ హైటెన్షన్ లైన్ మరియు లేక్ వ్యూ కాలనీ మెయిన్ రోడ్డు వద్ద జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ మరియు డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ యాసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)తో కలిసి, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డుపై నీరును మోటార్ సాయంతో క్లియర్ చేస్తున్న పనులను హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు మాట్లాడుతూ హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ యాసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వకుండా చూసేందుకు చర్యలు ప్రారంభించిన సందర్భంగా త్వరితగతిన నీళ్ళను మళ్ళించి, ప్రజలకు మరియు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలని చెప్పడం జరిగింది అని, .అలానే ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్ల బాగోగులు, డ్రైనేజీ వ్యవస్థను సరిచేయడం వంటి పనులను వేగవంతం చేయాలని సూచించడం జరిగింది అని, అలానే హైదర్ నగర్ డివిజన్ లో రోడ్ల నిర్వహణ మరియు గుంతల భర్తీ వంటి పనులను ప్రజలకు మరియు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, హైడ్రా టీం సూపర్వైజర్ గురు, డివిజన్ నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## నాచారం డివిజన్‌లో అక్రమ నిర్మాణ అనుమతులను రద్దు చేయాలి

### జోనల్ కమీషనర్‌ను కలసి వినతిపత్రం ఇచ్చిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్

నాచారం జులై 26(వాయిస్ టుడే):నాచారం అన్నపూర్ణ కాలనీ సరిహద్దులోని స.నెం.106, 107 ఇండస్ట్రియల్ బఫర్ జోన్ ఖాళీ స్థలం కబ్జా.కోట్లు విలువ చేసే ఈస్థలంలో బహుళ అంతస్తుల భవనం నిర్మించాలనేది వారి పన్నాగం. నాచారం వెస్లీ ప్రభుత్వ ఎయిడెడ్ స్కూలుకు వెళ్లే దారినే కబళిస్తూ నిర్మాణం.స్థానిక నాయకులు మాట్లాడుతూ నాచారం ఇండస్ట్రియల్ ఏరియాకు అన్నపూర్ణ కాలనీ రెసిడెన్షియల్ ఏరియాకు మధ్య 100 అడుగుల వెడల్పుతో బఫర్ జోన్ ఉండాలని అదీ గాకుండా వెస్లీస్కూలు విద్యార్థులు ఎన్నో ఏళ్లుగా ఈస్థలం నుంచే పాఠశాలకు వెళుతున్నారని, గత ఏడాది వారికి దారి లేకుండా కబ్జాదారులు ప్రహరీ గోడని నిర్మిస్తే రెవెన్యూ అధికారులు స్పందించి ఆ అడ్డుగ గోడను తొలగించడం జరిగింది. వారు మళ్లీ విద్యార్థులకు దారి లేకుండా చేసి సదరు స్థలాన్ని ఆక్రమించుకుని మళ్లీ నిర్మాణ పనులు మొదలుపెట్టడం జరిగింది.గతంలో స్పందించిన తహశీల్దార్ సదరు స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని ఆదేశించిన వారి ఆదేశాలను విస్మరించి నిర్మాణ పనులు మొదలు పెట్టడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. కావున ఇట్టి స్థలంపై అనేక వివాదాలు జరుగుతున్న నేపథ్యంలో పూర్వపరాలు పరిశీలంచాలని, తప్పుడు ధ్రువపత్రాలతో పొందిన అనుమతులను వెంటనే రద్దు చేసి నిర్మాణం పనులను నిలిపివేసి స్థలాన్ని కాపాడాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ని లిఖిత పూర్వకంగా కోరుతూ వినతిపత్రం అందచేసిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్.వారితో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెంద్రమౌళి, సినియర్ నాయకులు గడ్డం రాజిరెడ్డి, గందమల్ల గోపి తదితరులు పాల్గొన్నారు.



## జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 26(వాయిస్ టుడే): శనివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేసిన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్"ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి శు భాకాంక్షలు తెలియజేశారు . అనంతరం మాట్లాడుతూ .... నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 26(వాయిస్ టుడే): శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగ రావు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, 18 వ వార్డు కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ జనరల్ సెక్రటరీ పద్మ రావు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## శోభ కిరాణా & జెనెరల్ స్టోర్‌ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్

కత్బుల్లాపూర్ జులై 26(వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శోభ కిరాణా & జెనెరల్ స్టోర్ ను ప్రారంభించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అనంతరం మాజీ డిప్యూటీ మేయర్ ను మరియు నాయకులను సన్మానించి నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథ్,191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ పవన్, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కె.వి మోహన్,మాజీ ప్రెసిడెంట్ కృష్ణ, కాలనీ వాసులు పూర్ణ,మల్లారెడ్డి, తిరుపతి,ప్రదీప్,మాధవ్ రావు, జితేందర్, రామ్ పర్వేష్, రవీందర్ రెడ్డి, సంపత్, బాలాజీ, రామ్, ఓం ప్రకాష్, బేతపూడి రాజు, మల్లేష్, రామ చారీ, కొండా బాబు,చారీ, స్వామి, బాల కోటయ్య, యజమానులు శోభ,ఉపేందర్,పవన్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి తమకు తాము రక్షించుకునే విధంగా తీర్చిదిద్దాలి మారుతి వరప్రసాద్

సికింద్రాబాద్, జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): క్రీడాకారుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు తనను తాను రక్షించుకునే విధంగా నమ్మకం కలిగే లా తీర్చిదిద్దాలని తెలంగాణ స్టేట్ లెవెల్ తైక్వాండో చాంపియన్ షిప్ అసోసియేషన్ సరూర్నగర్ స్టేడియం ట్రెజరర్ మారుతి వరప్రసాద్ అన్నారు. శనివారం తైక్వాండో సీనియర్, సబ్ జూనియర్ 2025 పోటీలు సరూర్నగర్ స్టేడియంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఆత్మ రక్షణతోపాటు శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చన్నారు. అనంతరం జనరల్ సెక్రెటరీ, వహాజ్ అలీఖాన్, వర్కింగ్ అధ్యక్షులు ,గుర్రం కృష్ణ ,మాట్లాడుతూ పి ల్లల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ఉత్తమ క్రీడాకారులు గా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి పోటీల్లో జయాపజయాలు సర్వసాధారణమని, ఓడిపోయామని కుంగిపోరాదని వారు సూచించారు. తిరిగి మళ్లీ ప్రయత్నిస్తే తప్పక విజయం వరిస్తుందన్నారు. ఈ పోటీలలో 800 మంది పాల్గొనగా విజేతలకు మహేశ్వర్, టెక్నికల్ కమిటీ చైర్మన్ నరసింహా, కృష్ణ, వంశీ, వెంకటేశం , మెమెంటోలు, సర్టిఫికేట్లు అందజేశారు.




## రైతులకు యంత్ర పరికరాలు సమకూర్చి, అందించడానికి కృషి చేస్తాం...

**జూలకంటి యోగేశ్వర్ రెడ్డి...**

**రోటరీ క్లబ్ ఆఫ్ చేంజ్ మేకర్స్ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక**

సికింద్రాబాద్, జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): రైతులకు సంబంధించిన యంత్ర పరికరాలను సమకూర్చి రైతులకు అందించడానికి కృషి చేస్తామని నూతనంగా రోటరీ క్లబ్ ఆఫ్ చేంజ్ మేకర్స్ కి ఎన్నికైన ప్రెసిడెంట్ జూలకంటి యోగేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు శనివారం బేగంపేటలోని రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్లో రోటరీ క్లబ్ ఆఫ్ చేంజ్ మేకర్స్ కార్యవర్గ సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నర్ ఫర్ రోటరీ డిస్ట్రిక్ట్ 3150 డాక్టర్ ఎస్.వి రాంప్రసాద్, ఏ జీ శ్రీధర్, ఫౌండర్ చైర్మన్ సురేష్ ఆకుల లు హాజరై నూతన కార్యవర్గ కమిటీకి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాంప్రసాద్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన జూలకంటి యోగేశ్వర్ రెడ్డి, సెక్రటరీ పడాల శ్రీనివాస్, ట్రెజరీ ప్రభాకర్ అర్థం లచే ప్రమాణస్వీకారం చేయించారు. ఏజి శ్రీధర్ కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెసిడెంట్, సెక్రటరీలు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులకు సంబంధించిన అవసరాలు తీర్చడానికి స్కూల్స్ ని టేక్ ఓవర్ చేసి విద్యార్థుల అవసరాలు తీరుస్తామని, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని, ఎడ్యుకేషన్ ఎన్విరాన్మెంట్ లపై విద్యార్థులకు అవగాహన ప్రోగ్రాంల వంటివి ఏర్పాటు చేస్తామని, ప్రాజెక్టుని ఇంకా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి ముట్టడికి ఎన్.ఎస్.యు.ఐ పిలుపు..

**కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద భారీ భద్రత ఏర్పాటు చేసిన పోలీసులు..**

**పాడి కౌశిక్ రెడ్డికి అండగా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు...**

శేరిలింగంపల్లి, జూలై 26 (వాయిస్ టుడే): హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో శనివారం ఎన్.ఎస్.యు.ఐ, కౌశిక్ రెడ్డి ఇంటి ముట్టడికి పిలుపునిచ్చింది.ఈ సందర్భంగా పోలీసులు ఆయన ఇంటి వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు శేరిలింగంపల్లి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నాయకత్వంలో కొండాపూర్ లోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. అయితే ఎన్.ఎస్.యు.ఐ నాయకులు తమ నిర్ణయాన్ని మార్చుకొని ఇంటిని ముట్టడించకుండా కొండాపూర్ లోని ఫ్లైఓవర్ వద్ద నిరసనకు దిగారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని అన్నారు. అనవసరంగా ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన సూచించారు. రాజకీయంగా చేసే విమర్శలకు పత్రికా ముఖంగా ఖండించి, తమ వైఖరిని చెప్పాలి కానీ, ఇలా ఘర్షణలకు తావు తీసి దాడులకు పాల్పడేలా ప్రేరేపించడం సరి కాదని కొమిరిశెట్టి సాయిబాబా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం సుఖ సంతోషాలతో ఉండాలంటే మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని, కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులంతా సమిష్టిగా ప్రజల్లోకి వెళ్లి పార్టీకి పూర్వం వైభవం తీసుకువస్తామని సాయిబాబా అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ ఎన్నికల ముందు నాతో సహా నా అసిస్టెంట్ నెంబర్ పార్టీ నాయకుల నెంబర్లు సైతం ట్యాపింగ్ చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం

**ఉదయం రెండు గంటలు తప్ప ప్రజలకు అందుబాటులో ఉండని కూకట్ పల్లి ఎమ్మెల్యే**

**టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



కూకట్ పల్లి, జులై 26(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ముందు 90 శాతం అభివృద్ధి చేశాను అని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడు పనులే కావటం లేదంటూ డ్రామాలాడుతున్నాడు. హౌసింగ్ బోర్డును ఏర్పాటు చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆ భూముల పరిరక్షణకు ప్రస్తుత ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టిందని, పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఎమ్మెల్యే కనుసన్నల్లోనే కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని చెరువులు కుంటలు ఆక్రమించి అమ్ముకుని ఆయన అనుచరులు సొమ్ము చేసుకున్నారని ఆరోపణలున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పెద్ద ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పనిచేస్తుందని టిపిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు మూడుసార్లు ఎమ్మెల్యే అని చెప్పుకునే కృష్ణారావు రోజుకు రెండు గంటలకు మించి ప్రజలకు అందుబాటులో ఉండడని పేరుపొందిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో అభివృద్ధి జరగడంలేదని హౌసింగ్ బోర్డ్ భూములను అమ్ముకుంటున్నారని కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై బండి రమేష్ శనివారం మూసాపేట్లోని హేమ దుర్గాభవాని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన చేస్తోందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతో%శీ%దన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా 200 కోట్ల మంది మహిళామణులు ప్రయాణం చేశారన్నారు. రూ 500 కే గ్యాస్ 25 యూనిట్ల వరకు ఉచిత కరెంటు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మహిళా సాధికారత దిశగా ఎన్నో కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వరి వేస్తే ఒరేయ్ అన్న నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు తీరని ద్రోహం చేసిందన్నారు రైతు క్షేమంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.23 వేల కోట్ల రుణమాఫీ చేసిందని రైతు భరోసా కింద రూ.9,000 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించింది అన్నారు. ఇక కుకట్పల్లి నియోజకవర్గం విషయానికి వస్తే ఎమ్మెల్యే కృష్ణారావు సాంకేతికంగా గెలిచినా నైతికంగా ఓడిపోయాడని, అతని గెలుపును తాను అంగీకరించడం లేదని రమేష్ పేర్కొన్నారు కృష్ణారావు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడం లేదంటూ నానాయాగి చేసే కృష్ణారావు ఎమ్మెల్యేగా గత 11 ఏళ్లుగా నియోజకవర్గానికి ఏం చేశాడంటూ రమేష్ ప్రశ్నించారు. ప్రత్యర్థి వర్గాల ఫోన్లు ట్యాప్ చేయించడం అధికారులను బెదిరించడం ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం, బెదిరించడం తప్ప అతను నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని రమేష్ ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాప్ అయిన వారి పేర్లను ఆయన మీడియాకు వెల్లడించారు రోజుకు రెండు గంటలు మించి ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే ప్రభుత్వంపై తరచూ పనికిరాని, పసలేని విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. అసలు హౌసింగ్ బోర్డ్ ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం పలు రక్షణ చర్యలు తీసుకుంటుంది అన్నారు టిఆర్ఎస్ హయంలోనే హౌసింగ్ బోర్డ్ స్థలాలను ప్రభుత్వ స్థలాలను చెరువులు కుంటలు ఆక్రమించి నాయకులు కార్యకర్తలు దోచుకుతిన్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రోడ్లు కబ్జా చేసి డబ్బాలు వేయించి వారి నుంచి డబ్బులు వసూలు చేసేది నీ అనుచరులే అని విమర్శించారు. చెరువుల సుందరీకరణ పేరుతో టిఆర్ఎస్ నాయకులు దోచుకోవడానికి దారి చూపారన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జా అయితే వాటిని రక్షించేందు కు హైడ్రా తీసుకువస్తే దానిమీద విష%శీ% చిమ్ముతున్నా రని పేర్కొన్నారు. డబల్ బెడ్రూంలో కోసం 31 వేలు అప్లికేషన్లు వస్తే 900 మందికి మాత్రమే ఇచ్చారని కైతలాపూర్ లో నిర్మించిన ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా అలాగే ఉన్నాయ న్నారు. గత 15 ఏళ్లలో పేదలకు ఒక్క రేషన్ కార్డు సైతం ఇవ్వలేదని తమ ప్రభుత్వం 28,000 మందికి త్వరలో రేషన్ కార్డు ఇవ్వడం ఉన్నట్లు ప్రకటించారు దేశంలోనే మొట్టమొదటిగా రేవంత్ రెడ్డి గారు ఆయంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు తమ ప్రభుత్వం వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ 10 కోట్లు కేటాయించడంతోపాటు మరెన్నో నిధులను మున్సిపాలిటీకి జిహెచ్ఎంసికి ఇవ్వడం జరిగిందన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం లో అభివృద్ధి ఏం జరగలేదని హౌసింగ్ బోర్డ్ లో ఇంకా ఎల్ఐజీ ఇళ్లు రిజిస్టర్ కాలేదని ట్రాఫిక్ సమస్య అలాగే ఉందని, అయితే అభివృద్ధి 90 శాతం పూర్తి అయిందని 26 కులాలను బీసీల్లో కలుపుతామని ఎన్నికల ముందు పెద్ద డ్రామా ఆడాడనీ రమేష్ విమర్శించారు. మూసాపేట వై జంక్షన్, జేఎన్టీయూ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కూకట్ పల్లిలో పీజీ కాలేజీ ఏర్పాటుకు హౌసింగ్ బోర్డ్ లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఎస్సీ వర్గీకరణకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఈ సమావేశంలో ఏ, బి బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

## బీసీ లకు రామ్ చందర్రావు క్షమాపణ చెప్పాలి

**బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్**



సికింద్రాబాద్,జూలై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీ లను అవమాన పరిచే విధంగా బీసీ రిజర్వేషన్ బిల్లు ను 9 వ షెడ్యూల్ లో పెట్టడం కుదరదు అంటూ మాట్లాడిన తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచందర్ రావు తక్షణమే బీసీలకు క్షమాపన చేప్పాలని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ డిమాండ్ చేశారు. క్షమాపనులు చెప్పని పక్షంలో ఆయన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. శనివారం ఓయూలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో బిల్లును ప్రవేశ పెట్టినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తెలిపాయనీ, అందులో బీజేపీ పార్టీ కూడా ఉంది అని తెలిపారు. ఢిల్లీ లో మీడియా సమావేశంలో రామచందర్ రావు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లు ను ఎట్టి పరిస్థితి లో 9 షెడ్యూల్ లో చేర్చలేమని, న్యాయం పరంగా ఇబ్బందులు ఉంటాయనీ చెప్పడం బీసీ లను అవమానపరచడమేనన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేసినప్పుడు రాని ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు వస్తాయని ప్రశ్నించారు. ముస్లింల ను తొలిగిస్తే బీసీ రిజర్వేషన్ లు ఇస్తామనడం విడ్డురం అన్నారు. పార్లమెంట్ సమావేశాలలో బీజేపీ ఎంపి లు బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలనీ డిమాండ్ చేశారు.




## బిసి రిజర్వేషన్‌ను నైన్త్ షెడ్యూల్లో చేర్చాలి.... పలువురు వక్తలు

సికింద్రాబాద్, జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): 42% బీసీ రిజర్వేషన్ బిల్లుని నైన్త్ షెడ్యూల్లో పెట్టాలని పలువురు వక్తులు డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జర్నలిస్ట్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో కులగనన, ప్రాధాన్యత, అవశ్యకత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్టులు పలువురు వక్తలు హాజరై మాట్లాడారు. భారతదేశంలో కులగన ను చేపట్టాలన్న రాహుల్ గాంధీ ఆలోచన సక్సెస్ అయ్యారని అభినందనలు తెలియజేశారు. బీసీ రిజర్వేషన్ల ను నైన్త్ షెడ్యూల్లో చేర్చాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబటి సురేందర్ రాజు, కడంపల్లి వేణుగోపాల్ కొంపల్లి వెంకట్ గౌడ్ దొమ్మాట వెంకటేష్ శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్ యాదవ్ నీలం వెంకన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బ్లాక్ మార్కెటింగ్‌ను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం

**వ్యవసాయ అధికారుల కనుసన్నల్లో బ్లాక్ మార్కెట్ దందా....**

**తెలంగాణ ప్రజా ఫ్రంట్ నేతల మండిపాటు...**

సికింద్రాబాద్, జూలై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): వానకాలం పంటల సాగు కీలక దశకు చేరుకుంటున్నా, రైతాంగానికి సరిపడా ఎరువులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనికి యూరియా బ్లాక్ మార్కెటింగ్ ను నియంత్రించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమవడమే కారణమని తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ రాచమోని నాగభూషణ్, కో- కన్వీనర్ మెంతెన సంజీవరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో యూరియా కృత్రిమ కొరతకు అధికార యంత్రాంగం, కొందరు కాంగ్రెస్ నాయకుల కుమ్మక్కు అవడమే కారణమని ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని ప్రభుత్వం చెబుతున్న మాటలు పచ్చి అబద్ధం అని అన్నారు. ఫెర్టిలైజర్ షాపుల ముందు రైతులు బారులు తీరిన పరిస్థితి ప్రభుత్వానికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. సింగిల్ విండో సొసైటీలకు నిధులు లేకపోవడంతో యూరియా, డీఏపీ వంటి ఎరువులను తెప్పించుకోలేకపోతున్నాయని, వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం వల్ల సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఆయన ఆరోపించారు. కేంద్రం నుంచి రికార్డు స్థాయిలో 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వస్తున్నా, కొరత ఎందుకు వస్తుందో వారే చెప్పాలని డిమాండ్ చేశారు. సొసైటీలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు కూడా కేటాయించిన స్థాయిలో యూరియాను తెప్పించుకోవడం లేదని, తమ వద్ద నగదు నిల్వలు లేవని సాకు చెబుతున్నాయని వివరించారు.



**బ్లాక్ మార్కెట్ దందా, లింకు బెడదతో రైతులకు పెరిగిన భారం...!**

ప్రైవేటు డీలర్లు, సొసైటీలు యూరియా కృత్రిమ కొరతను సృష్టించి రైతుల అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్లో యూరియా ధర రూ. 266 ఉండగా, ప్రైవేటు డీలర్లు ఏకంగా రూ. 150 నుంచి రూ. 400 వరకు అదనంగా పెంచి అమ్ముతున్నారని, ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే పెట్టుబడుల పేరుతో అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. యూరియా కావాలంటే జింక్ లేదా ఇతర మిశ్రమ ఎరువులు కొనాలని లింకులు పెడుతున్నారన్నారు. ఐదు టన్నుల యూరియా కావాలంటే పది టన్నుల 20-20, 3-16 వంటి ప్రొడక్టులు కొనాలనే షరతులు విధిస్తున్నారని వివరించారు. కొందరు సొసైటీ నిర్వాహకులు ప్రైవేటు డీలర్లకు యూరియా అమ్ముకునేందుకు సహకరిస్తున్నారని, రాత్రి సమయాల్లో యూరియాను రహస్యంగా తరలించి బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారని ఆరోపణలు ఉన్నాయని టీపీఎఫ్ నేతలు తెలిపారు. నానో యూరియా బాటిల్ తీసుకుంటేనే యూరియా ఇస్తామనే బలవంతపు లింకు విధానం వల్ల ఒక్క యూరియా బస్తాకే రూ. 600కు పైగా ఖర్చు చేయాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు ఈ తంతు తెలిసినా పట్టించుకోవడం లేదంటే, వారి కనుసన్నల లోనే ఈ బ్లాక్ మార్కెటింగ్ జరుగుతోందని స్పష్టమవుతోందన్నారు. ఎరువుల సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పూర్తిగా విఫలమయ్యాయని టీపీఎఫ్ నేతలు తీవ్రంగా విమర్శించారు. కేంద్రం నుంచి రావాల్సిన కోటా రావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంటే, రాష్ట్రంలో కొరత లేదని వ్యవసాయ అధికారులు చెబుతూ రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. ఎరువులు ఎక్కువ వాడితే దిగుబడి పెరుగుతుందనే దురభిప్రాయం నుంచి రైతులను బయట పడేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని కలుపుకొని, కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తూ, రైతాంగానికి కావలసిన ఎరువులు నెలవారీ కోటా ప్రకారం రాష్ట్రానికి అందేలా పోరాడాలని టీపీఎఫ్ డిమాండ్ చేసింది. అందిన ఎరువులను ఎప్పటికప్పుడు రైతాంగానికి సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. కారణాలు ఏమైనా సకాలంలో రైతులకు ఎరువులు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయి అని టీపీఎఫ్ నేతలు తేల్చి చెప్పారు.

# ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నాం

## పది సంవత్సరాల కాలంలో అనుభవించాల్సిన స్వేచ్ఛ జీవితాన్ని కోల్పోయాం....

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క




సికింద్రాబాద్, జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యా వ్యవస్థను తీర్చి దిద్దుతున్నామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పేద బతుకులు మారాలంటే విద్యను నిర్లక్ష్యం చేయవద్దని, బాగా చదివి తెలంగాణ, దేశ అభివృద్ధిలో భాగం అవ్వాలని సూచించారు. శనివారం ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు అంశాలపై దృష్టిని కేంద్రీకరించిందని, ఒకటి విద్య, రెండవాడి వైద్యమని అన్నారు. రాష్ట్రంలో 104 యంగ్ ఇండియా స్పోర్ట్స్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలను ప్రారంభిస్తున్నామని అన్నారు. వీటి వల్ల తెలంగాణ ముఖ చిత్రం మారుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. దేశానికి ఒక ఉన్నత ప్రధాన మంత్రిని అందించిన ఘనత ఉస్మానియా విశ్వవిద్యాలయానిదని అన్నారు. పబ్లిక్ యూనివర్సిటీలలో ఉన్న అన్ని బకాయిలను చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. ఆడిటోరియం నిర్మాణం కోసం అవసరమైన చర్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రకటించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రారంభం నుంచి ఉన్నతమైన చరిత్రను కలిగి ఉందని, ఇది తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఆలోచనలు, భావజాలాలు ఏమైనా స్వేచ్ఛగా వ్యక్తం కావాలని, అన్ని హక్కుల లోకెల్లా భావ ప్రకటన స్వేచ్ఛ చాలా ముఖ్యమని అన్నారు. యుద్ధం చేసి సాధించుకున్న తెలంగాణలో పది సంవత్సరాల కాలంలో అనుభవించాల్సిన స్వేచ్ఛ జీవితాన్ని కోల్పోయామని అన్నారు. అలాగే పీపుల్స్ మార్చ్ సందర్భంగా ప్రజల సమస్యలను విన్నామని, కళ్ళారా చూశామన్నారు. ఈ పరిస్థితులు మారాలని ప్రజా ప్రభుత్వంగా కలిసి ముందుకు వెళ్ళాలని అనుకున్నామని, అది ఇప్పుడు సాధించామని అన్నారు. ఉన్నత విద్యను స్కిల్ బేస్డ్ నాలెడ్జ్ సెంటర్ గా ప్రభుత్వ విశ్వ విద్యాలయాలను తయారు చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. స్కిల్ యూనివర్సిటీ నీ ఏర్పాటు చేశామని అన్నారు. అడ్వాన్స్ ట్రైనింగ్ సంస్థల ద్వారా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించి యువతను ఉద్యోగులుగా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. విశ్వ విద్యాలయాలల్లో అధ్యాపకుల నియామకం చేయబోతున్నామన్నారు. ప్రతి బిడ్డకు ఉద్యోగం వచ్చేలా చర్యలు తీసుకుంటామని, ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ భాషగా ఉన్న ఇంగ్లీష్ భాషలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. దేశంలో మొదటి సరిగా, సమగ్రంగా కులగణన చేపట్టామని, దేశానికి ఆదర్శంగా నిలిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం, రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డి, ఓ ఎస్ డి ప్రొ. ఎస్. జితేందర్ నాయక్, యూజిసి డీన్ ప్రొ. బి. లావణ్య,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీం, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ ప్రొ. సయద్ తలాత్ సుల్తాన, వైస్ ప్రిన్సిపాల్స్ డా. కొండా నాగేశ్వరరావు, డా. బాలు నాయక్, డా. పి. స్వాతి, డా. సి. ఎస్. స్వాతి లతో పాటు వివిధ శాఖల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద యెత్తున్న పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చొరవతో మత్తడి మరమత్తులకై పరిశీలన చేసిన అధికారులు

దంతాలపల్లి జూలై26(వాయిస్ టుడే):– దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామంలోని కొండలమ్మ చెరువు మత్తడి గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు వర్షపు నీటి కోతకు మత్తడి కింద లోయలు కోసి బారి గుంతలు ఏర్పడ్డాయి,మత్తడి ముందు ఉన్న సిసి రోడ్ క్రింద లోయ కోసి రైతులకు, ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న దృష్ట్యా ఈ విషయం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ తెలియజేయగా వెంటనే స్పందించిన ఆయన ఆయా శాఖ అధికారులకు ఆదేశించారని. ఈ విషయమై ఐబి డి ఈ వినయ్, ఏఈలు భరత్, శ్యామ్ లు శనివారం రోజున గతంలో మత్తడి కోతకు గురైన ప్రదేశాన్ని పరిశీలించి అతి త్వరలో మరమత్తు లు చేపడతామని చెప్పారని బొడ్లాడ గ్రామ మాజీ సర్పంచులు చిట్టి సతీష్ రెడ్డి, జలగం నరేందర్ గౌడ్ లు తెలియజేశారు.






# ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించకుంటే ఆగస్టు 15 నుండి ఉద్యమాలు చేపడతాం

## తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ....

సికింద్రాబాద్, జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆగస్టు 15 నుండి ఉద్యమం చేపడతామని తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ హెచ్చరించింది. శనివారం నాంపల్లిలోని కార్యాలయంలో ఉద్యోగ సంఘాలు చేసి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్ లు మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి గత 17 నెలలుగా ఎదురు చూస్తూ పలుమార్లు మంత్రివర్గం తో అధికారుల కమిటీతో చర్చలు జరిపినప్పటికీ ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇచ్చినా ఉద్యోగుల సమస్యలు ఇంకా పెండింగ్లో ఉండటం శోచనీయమని తమ అసహనాన్ని ప్రదర్శించారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం పెండింగ్ బిల్లులు నెలకు 700 కోట్లు చెల్లిస్తామని చెప్పినప్పటికీ గత నెలలో కేవలం 153 కోట్ల రూపాయలు మెడికల్ బిల్లులను చెల్లించారని, 1917 కోట్లు ఇంకా ఎప్పుడు చెల్లిస్తారని ప్రశ్నించారు. ఉద్యోగుల ఆరోగ్య కార్డులను ఈహెచ్ఎస్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్థిక శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. 2023 నుండి అమలు చేయాల్సి న నూతన వేతన సవరణ మాట ఎత్తకపోవడం శోచనీయమన్నారు. అధికారుల కమిటీకి టీజీఇ జేఏసీ ఇచ్చిన 57 డిమాండ్లకు సంబంధించి నివేదికను ఇంతకాలం బయట పెట్టకపోవడం అధికారులు నిర్లక్ష్యంగా నిదర్శనం అన్నారు. కొన్ని శాఖల్లో ఉద్యోగులు ఖాళీలను తగ్గిస్తూ డౌన్ సైజ్ చేయాలని చూడటం దుర్మార్గమన్నారు. కొత్త పోస్టను సూచించే క్రమంలో ఖాళీలను కొత్త పోస్టులుగా అప్ గ్రేడ్ చేస్తే సరిపోతుందను సూచించారు. ముఖ్యమంత్రి, యావత్ మంత్రిమండలి సభ్యుల ఆదేశాలను గౌరవించాల్సిన అధికారులందరూ ఉద్యోగులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారనే అనుమానం కలగకుండా ఉండాలంటే సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయుటకు తక్షణమే అధికారులు ఆదేశాలు జారీ చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 57 మెమో ద్వారా పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించేందుకు 50% ఫిట్న అమలు చేయాలన్నారు. వివిధ కారణాలతో సస్పెండ్ అయినా ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని, గచ్చిబౌలి స్థలాలు భాగ్యనగర్ కేటాయించాలని, స్థానికత ప్రాతిపదికగా అదనపు పోస్టులను సృష్టించి జీవో నెంబర్ 317 బాధితులకు న్యాయం చేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని, ఎస్ఎస్సి ఉద్యోగులు 29 రోజుల సమ్మె కాలపు వేతనాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ ఒకటిని పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటిస్తూ నిరసన కార్యక్రమాలు జిల్లా కేంద్రాల్లో జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పి దామోదర్ రెడ్డి అడిషనల్ సెక్రటరీ జనరల్, కో చైర్మెన్, డిప్యూటీ సెక్రటరీ జనరల్, వైస్ చైర్మెన్, కార్యదర్శులు సంయుక్త కార్యదర్శి లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల చొరవ ఎంతైనా అవసరం

### డీఈఓ రవీందర్ రెడ్డి

### పెద్ద ముప్పారం టీచర్స్ అసోసియేషన్ సౌజన్యంతో స్మార్ట్ టీవీ మరియు సిస్టం బౌకరణ

దంతాలపల్లి జూలై26(వాయిస్ టుడే):–దంతాలపల్లి మండలం పెద్దముప్పారం స్థానిక ఉన్నత మరియు ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు టీచర్స్ అసోసియేషన్ సౌజన్యంతో దాతల సహకారంతో 85000 వెల రూపాయల విలువ గల టీవీ మరియు సిస్టం ను అందజేశారు. శనివారంనాడు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో విద్యార్థుల పై ఉపాధ్యాయుల చొరవ ఎంతైనా అవసరం ఉందని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు మునుముందు ఇంకా కొనసాగించాలని కోరారు.ఈ సందర్భంగా పెద్దముప్పారం టీచర్స్ అసోసియేషన్ వారిని కొనియాడారు. అనంతరం దంతాలపల్లి మండల విద్యాధికారి మరియు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీదేవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేయడం ఉపాధ్యాయులకే సాధ్యమవుతుంది కాబట్టి పెద్ద ముప్పారం టీచర్స్ అసోసియేషన్ వారికి పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.అలాగే దాతలు1) పి ఎంటీఏ 2)బి.జయరాజ్ 3)రామగిరి శంకర్ 4)యన్నం.సత్యనారాయణ 5)యన్నం. అలంకార్ 6)కొనకటి.వెంకట్ రెడ్డి 7)రచ్చ.శ్రావణ్ కుమార్ 8)లింగబత్తుల.మోహన్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పెద్ద ముప్పారం టీచర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జల్లా లక్ష్మీనారాయణ,వాసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి లుమాట్లాడుతూ ఈ అవకాశం మాకు కల్పించినందుకు మా గ్రామానికి మా విద్యార్థి విద్యార్థులకు సేవ చేయడం అనేది చాలా గర్వకారణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్ మరియు పెద్ద ముప్పారం టీచర్స్ అసోసియేషన్ కోశాధికారి కొమ్మనబోయిన వంశీకృష్ణ, సభ్యులు పెల్లి రవీందర్ రెడ్డి,గోడిశాల నగేష్, కుందెనసుమతి, ఊడుగుల లింగయ్య , ఉపాధ్యాయులు ఎండి యాకూబ్ పాషా, ఐలోని రమేష్ కూరపాటి ఆంజనేయులు, కొంపల్లి శంకరయ్య, అంతిరెడ్డి సోమేశ్వరరావు, రవీంద్ర చారి, హరికృష్ణ చారి, అర్పిత తదితరులు పాల్గొనడం జరిగింది.




## దేశసరిహద్దులో సైనికుల సేవలు చిరస్మరణీయం

తొర్రూరు, జులై 26 వాయిస్ టుడే : దేశ సరిహద్దులో సైనికులు చేసిన సేవలు చీరస్మరణీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు క్లబ్ అధ్యక్షులు సుర్నం రామనర్సయ్య అన్నారు.కార్గిల్ విజయ్ దివాస్ డే సందర్భంగా శనివారం ఆర్మీలో పని చేసిన జవాన్లు ముడుపు రాజేష్ రెడ్డి, కొండాపురం సైదులు,భాస్కర్ నాయక్ లను పూలమాల, శాలువులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ నర్సయ్య మాట్లాడుతూ సైనికులు దేశ రక్షణ కోసం దేశ సరిహద్దుల్లో, కార్గిల్ యుద్ధంలో పశు వులు బాసిన సైనికుల సేవలు మరువలేని వన్నారు. ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ పి.కిరణ్ కుమార్, జెడ్ సి చిదిరాల నవీన్ ,రీజియన్ సెక్రెటరీ టి వెంకటేశ్వర్లు, క్లబ్ కార్యదర్శి ముడుపు రవీందర్ రెడ్డి , క్లబ్ కోశాధికారి వజనపల్లి శ్రీనివాస్,క్లబ్ జాయింట్ సెక్రెటరీ బి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

తొర్రూరు, జులై 26 వాయిస్ టుడే : దేశ రక్షణ కోసం పాటుపడే సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని సంక్షేమ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ విజయరత్నమాల తెలిపారు.

కార్గిల్ విజయ దివస్ ను పురస్కరించుకొని మేరా యువభారత్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అమర సైనికుల త్యాగాలను స్మరించుకున్నారు. నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు వీరన్న నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. 1999 లో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు శత్రుదేశంపై అసమాన పరాక్రమం ప్రదర్శించారని కొనియాడారు. శత్రు సైనికులను మట్టుబెట్టి ఆపరేషన్ విజయ్ ను విజయవంతం చేశారన్నారు. ఎందరో సైనికుల త్యాగాల ఫలితంగా భారత్ సురక్షితంగా ఉందని, వారి త్యాగాలను ఏటాస్మరించుకోవాలన్నారు. యువత, విద్యార్థులు దేశభక్తుని పెంపొందించుకోవాలని, సైన్యంలో చేరి సేవలు అందించేందుకు ముందు వరసలో నిలవాలని కోరారు.

## చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదింప చేయాలి

### ఐద్వా తొరూరు మండల కార్యదర్శి బొల్లం మమత



తొర్రూరు, జులై 26 వాయిస్ టుడే : చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు తక్షణమే ఆమోదింప చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం తొరూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొల్లం మమత మాట్లాడుతూ, వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు వెంటనే పెన్షన్ మంజూరి చేయాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్య సదుపాయాలు కల్పించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని.. మహిళలపై అత్యాచారాలు జరిగితే కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలకు అనుగుణంగా మరోసారి తప్పు చేసేందుకు భయపడేలా కఠినంగా శిక్షించాలని... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. జులై 28 జిల్లా కేంద్రంలోని పెరుమానుల జగన్నాథం భవనంలో ఐద్వా 2వ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 27 జూలై 2025

# ఫొటోగ్రాఫర్ శ్యామ్‌ను పరామర్శించిన దాస్యం



హనుమకొండ, వాయిస్ టుడే: సీనియర్ ఫోటో జర్నలిస్ట్, నమస్తే తెలంగాణ ఉమ్మడి జిల్లా ఫొటోగ్రాఫర్ సకినాల శ్యామ్ సతీమణి సువర్ణ ఇటీవల అకాల మరణం పొందగా వరంగల్ ఎంజీఎం వద్ద ఉన్న శ్యామ్ ఇంటికి శనివారం ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ వెళ్లి శ్యామ్ ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్యామ్ సతీమణి సువర్ణ చిత్రపటానికి వినయ్ భాస్కర్ పుష్పాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం వినయ్ భాస్కర్ ఫోటో గ్రాఫర్ శ్యామ్ కు ఆర్థిక సాయం అందజేశారు.

# కాజిపేట ఐటిఐలో ఉచిత కంటి మరియు దంత పరీక్షలు



కాజీపేట, వాయిస్ టుడే: ప్రభుత్వ ఐటిఐ కాజిపేట నందు శనివారం కంటి మరియు దంత పరీక్షలు నిర్వహించారు. శరత్ కంటి ఆసుపత్రి హనుమకొండ వారి ఆధ్వర్యంలో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ స్నిగ్ధాస్ డెంట్ ఫెసియల్ వారు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. ఇందులో సుమారు 150 మంది స్థానికులు, ప్రభుత్వ ఐటిఐ విద్యార్థులు మరియు ఐటిఐ సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. నిర్మాణ్ ఆర్గనైజేషన్ వారు విద్యార్థులకు వృత్తి పరమైన ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నిగ్ధాస్, కాజీపేట ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రముఖ జాతీయ చిత్రకారుడు రాజేశ్వర్ గంగపుత్రను సత్కరించించిన

## తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 26: హైదరాబాద్ మహనగరంలోని మాదాపూర్ లో గల చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరిలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యములో ప్రముఖ జాతీయ చిత్రకారుడు నన్నుట రాజేశ్వర్ గంగపుత్ర మీనం పేరుతొ మత్య సంపద వృత్తి పై సొంతంగా సోలో ఆర్ట్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన సందర్బంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర సందర్శించారు. ఈ సందర్బంగా నన్నుట రాజేశ్వర్ గంగపుత్రకు పుష్ప గుచ్చము అందజేసి అయన ను శాలువాతో సత్కరించారు అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ రాజేశ్వర్ గంగపుత్ర మీనం పేరుతో మత్య సంపద వృత్తి పై సొంతంగా సోలో ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమంటూ చిత్రకారుడు తన చిన్ననాటి సాంప్రదాయ మత్యకార గంగపుత్ర మహిళలు చేపల చెరువు వద్ద తాగు నీటి కోసం బి%శీ%దెలతో వచ్చి ముచ్చట్లు పెడుతున్న చేపల అమ్మకాల కళాఖండాలను అతడి చిత్ర కళా నైపుణ్యానికి ప్రతీకలని కొనియాడుతు నన్నుట రాజేశ్వర్ గంగపుత్ర లాంటి నిరుపేద చిత్రకారులను రాష్ట కేంద్ర ప్రభుత్వాలు తగిన గుర్తింపు అవకాశాలు కల్పించి భాష సాంస్కృతిక పర్యాటక శాఖల ద్వార చిత్రకారులకు ప్రోత్యాహం అందించాలన్నారు



# మండలంలోని బ్రిడ్జిలకు,రోడ్లకు మోక్షమెప్పుడు

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్

రామడుగు, జూలై 26(వాయిస్ టుడే): మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి బ్రిడ్జి నిర్మాణలు పూర్తి కాకుండా మండలంలోని గ్రామాలు జలమయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మోతె గ్రామంలో బ్రిడ్జిపై బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని బ్రిడ్జికి ఇరువైపులా గుంతలు పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.అదేవిధంగా గుండి గ్రామంలో ఉన్న బ్రిడ్జి వర్షాల కారణంగా శిథిలావస్థకు చేరిందని,అది ఎప్పుడు కూలుతుందో అని ప్రజలు భయాందోళనల్లో ఉన్నారని,కొత్తపెల్లి నుండి గంగాధర వరకు రోడ్డు గుంతలు మయంగా మారిందని స్థానిక ఎమ్మెల్యే గత సంవత్సరం లో 3 కోట్ల రూపాయలతో బ్రిడ్జిలు,కల్వర్టులు ప్రతిపాదన చేశారు కానీ జాడ లేదని అన్నారు.మోతె గ్రామం వర్షాలతో రాకపోకలకు ఇబ్బంది పడుతుందని,ఈ రోడ్డు మంజూరు అయిందని చెప్పుకుంటున్నారని మరి ఎందుకు పనులు చేయడం లేదని ప్రశ్నించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే తక్షణమే స్పందించి ప్రజా సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉప్పు శ్రీనివాస్ పటేల్,మండల ఎన్నికల ఇంఛార్జి జాడి బాల్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు అంబటి నర్సింగరావు,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి దయ్యాలు రాజు,సీనియర్ నాయకులు కట్ట రవీందర్,సూదగోని మహేష్ గౌడ్,అంబటి వినోద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది

## శాతవాహన యూనివర్సిటీని రాష్ట్రంలో అత్యుత్తమ స్థితిలో నిలబెట్టాలి

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్,జూలై 26(వాయిస్ టుడే): రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుంది అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కరీంనగర్ పట్టణంలోని శాతవాహన యూనివర్సిటీ పరిపాలన విభాగం మొదటి అంతస్తుకు 9 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో శంకుస్థాపన,అంతర్గత నీటి సరఫరా పైప్ లైన్ ఏర్పాటు చేయడానికి 2.10 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపన మరియు రెనోవేషన్ చేసిన ఆడిటోరియంను మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఉన్నప్పుడు ఈ స్థలాన్ని చూపెట్టి 200 ఎకరాలు సేకరించి 2008 వైఎస్సార్ హయాంలో శంకుస్థాపన చేయడం జరిగింది.నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు యూనివర్సిటీకి కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేశాం. 2004- 09 మధ్య వచ్చిన ఇంజనీరింగ్ కాలేజి జీవన్ రెడ్డి,తరువాత వచ్చిన ఇంజనీరింగ్ కళాశాల శ్రీధర్ బాబు తీసుకుపోయారు.తరువాత చాలా కాలం తర్వాత హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజి, శాతవాహన యూనివర్సిటీకి లా కాలేజి తెచ్చుకోవడం జరిగింది. శాతవాహన యూనివర్సిటీ లో అడ్మినిస్ట్రేటివ్ భవనంలో మొదటి అంతస్తుకు ,యూనివర్సిటీలో అంతర్గత పైప్ లైన్ కు శంకుస్థాపన చేసుకున్నాం.శాతవాహన యూనివర్సిటీకి పార్లిమెంట్ సభ్యుడుగా ఉన్నప్పుడు ఫుడ్ అండ్ సైన్స్ కోర్సు తేవడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఐటిఐలను, ఏటీసిలుగా అభివృద్ధి చేయడం జరుగుతుంది.అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా అభివృద్ధి చేయడం జరుగుతుంది. మాతృ భాష ,జాతీయ భాష, అంతర్జాతీయ భాష ఇంగ్లీష్ కి కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.ఏ భాషకు మేము వ్యతిరేకం కాదు అన్ని నేర్చుకోవాలి,కాంపిటీటివ్ లో ముందుకు వెళ్ళాలంటే ఇంగ్లీష్ లో శిక్షణ పొందాలి పనిలో స్కిల్స్ ఉంటే లక్ష రూపాయల జీతాలు కూడా వస్తున్నాయి. శాతవాహన యూనివర్సిటీకి ఫార్మసీ,లా కాలేజి, ఇంజనీరింగ్ కాలేజి ఇటీవల వచ్చాయి.జిల్లా మంత్రులు , ఎమ్మెల్యేలు యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. శాతవాహన యూనివర్సిటీ తెలంగాణలోనే అత్యున్నత స్థానం పొందేలా విద్యార్థులు,అధ్యాపకులు అందిపుచ్చుకోవాలి.పోటీ ప్రపంచంలో మీ గమ్యాన్ని చేర్చుకునేలా కష్టపడాలి.ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.మార్చ్ లోపు ఇంకో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. గురుకులాల్లో చదివే పిల్లలకు మెస్ చార్జీలు పెంచాం.ఇంటిగ్రేటెడ్ స్కూల్ కడుతున్నాం. శాతవాహనులు పరిపాలించిన గడ్డ.ఇక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరణ చేసుకుందాం. శాతవాహన ఉత్సవాలు కరీంనగర్ లో ఘనంగా జరుపుకుందాం.జిల్లా కేంద్రం బిడ్డగా యూనివర్సిటీ నీ మరింత అభివృద్ధి చేస్తాం.జిల్లాలో 4 ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీలు. కోర్టులలో వ్యవసాయ కాలేజి ఉంది.నేను ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ , సిరిసిల్లకు రెండు కేంద్రీయ విద్యాలయాలు తెచ్చాం.మోడల్ స్కూల్ లు తెచ్చాం.పాస్ పోర్ట్ ఆఫీస్ తెచ్చాం.తిరుపతికి రైలు తెచ్చాం. రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం.అడ్మినిస్ట్రేటివ్ భవనానికి, అంతర్గత నీటి సరఫరాకు శంకుస్థాపన చేసుకున్నాం. ఉమ్మడి జిల్లాకు ఎక్కడ విద్యకు సంబంధించిన సమస్యలు ఎదురైన మా ప్రజాప్రతినిదుల దృష్టికి తీసుకురండి అన్నారు.డిసెంబర్ 4 న ముఖ్యమంత్రి పెద్దపల్లి వచ్చినప్పుడు లా కాలేజి మరియు ఇంజినీరింగ్ కాలేజీ ప్రకటన చేశారు.చాలా సంవత్సరాలుగా లా కాలేజి ఇంజనీరింగ్ కాలేజి కోసం తిరిగినం. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి లో 240 సీట్లకు 160 సీట్లు మొదటి ఫేజ్ కౌన్సిలింగ్ లో నిండినాయి.శాతవాహన యూనివర్సిటీ మరింత అభివృద్ధి చేయడంలో ముందుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,వీసీ ఉమేష్ కుమార్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# విద్య,వైద్య రంగాల్లో మౌలిక మార్పులకు శ్రీకారం

## కలెక్టర్‌తో కలిసి ఆన్ లైన్ తరగతులు ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, జూలై 26(వాయిస్ టుడే): విద్య, వైద్య రంగాల్లో మౌలిక మార్పులకు రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇల్లంతకుంట మండలం రహింఖాన్ పేట గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తోందని చెప్పారు. అందులో భాగంగానే పాఠశాలల్లో ముఖ్యంగా మోడల్ స్కూళ్లల్లో ఆన్ లైన్ తరగతులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగానే ఆన్ లైన్ తరగతులు ప్రారంభిస్తున్నామన్నారు. ఈ నూతన విధానం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థం చేసుకోవడమే కాకుండా సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు.ఒక పాఠాన్ని మళ్లీ వినేందుకు వీలుకలుగుతుందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భవిష్యత్తును నిర్దేశించుకోవాలన్నారు.సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపిస్తున్నారంటూ ఎమ్మెల్యే కొనియాడారు.మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విజయవంతం కావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. సెలవు రోజుల్లో విద్యార్థులకు పూర్తిగా ఆటలకే పరిమితం కాకుండా చదువు కోసం కొంత సమయం వెచ్చించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సూచించారు.గ్రాడ్యుయేషన్ మంచి పై చదువులకు వెళ్లాలంటే ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని అన్నారు. కష్టపడి చదివే విద్యార్థులు భవిష్యత్తులో బాగుపడతారని, మంచి జీవితాన్ని గడపగలుగుతారన్నారు.

మోడల్ స్కూల్ లో విద్యార్థులకు కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విద్యార్థులకు గణితం, తెలుగు, అకౌంటింగ్ ఇంగ్లీష్ పాఠాలను బోధించారు.విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు. అలాగే విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ఆన్ లైన్ తరగతుల ద్వారా ఉచితంగా శిక్షణ అందిస్తున్నామన్నారు.ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన ఉపాధ్యాయులచే పిల్లలకు బోధన జరుగుతుందని,ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామని చెప్పారు.ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు అత్యంత కీలకమని. దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు. కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్,ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని కలెక్టర్ చెప్పారు.ఆన్ లైన్ తరగతులలో సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఆన్ అకాడమీ ద్వారా విద్యార్థులకు ఆన్ లైన్ శిక్షణా తరగతులు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేకించి అభినందించారు.ఏ జిల్లాలో లేనివిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆన్ లైన్ తరగతుల నిర్వహిస్తున్నారని తెలుసుకున్న మంత్రి కలెక్టర్ కు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు.దివ్యాంగుల ఆర్థిక పునరావాసం కింద డి.భాగ్యలక్ష్మి అనే మహిళకు ఆర్థిక చేయూతనందించారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలో బ్యాంగిల్, కంగన్ హాల్ పెట్టుకోవడం కోసం రూపాయలు 50,000 రూపాయల రుణం మంజూరు కాగా, ఆ చెక్కును భాగ్యలక్ష్మికి అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఇల్లంతకుంట తహసీల్దార్ ఎంఏ ఫారుఖ్, మండల అభివృద్ధి అధికారి వై.శశికళ, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్, పార్టీ నాయకులు పసుల వెంకటి, పాశం రాజేందర్ రెడ్డి,ఆకుల సత్యం, సురేందర్ రెడ్డి,బత్తిని నారాయణ తోపాటు కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# డీఎస్పీ మహేష్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్,జూలై 26(వాయిస్ టుడే): ఇటీవల మరణించిన హుజూరాబాద్ ఏసీపీ మాధవి భర్త డీఎస్పీ మహేష్ చిత్ర పటానికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పూలమాల వేసి నివాళి అర్పించారు.కరీంనగర్ లోని మాధవి నివాసానికి వెళ్లి వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ తో తనుకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఏసీపీ మాధవిని ధైర్యంగా ఉండాలని,ధైర్యంగా ఉంటూ బాగా చదువుకుని తండ్రి ఆశయాలను నెరవేర్చాలని మాధవి మహేష్ కుమారులకు మంత్రి సూచించారు. కేంద్ర మంత్రి వెంట మాజీ మేయర్ సునీల్ రావు నివాళులు అర్పించారు.




# వివేకానంద ఎన్సిసి ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ దివస్

కరీంనగర్, జూలై 26(వాయిస్ టుడే): స్థానిక వివేకనంద డిగ్రీ మరియు పి.జి కళాశాలలోని 9(టీ)బెటాలియన్ ఎన్ సి సి విభాగం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ .శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత సైనికులు తమ ధైర్యాన్ని, త్యాగాన్ని,దేశభక్తిని ,చాటుతూ ప్రతి ఒక్క భారతీయుడు గర్వపడేలాగా మనకు ఎన్నో విజయాలను అందిస్తున్నారు.వీర జవాన్లను ఆదర్శంగా తీసుకొని దేశసేవ కై ఎన్సిసి క్యాడేట్స్ అందరూ ముందుండాలి అని తెలియజేశారు. ఎన్సిసి విభాగ అధికారిని కెప్టెన్ కన్నెగంటి కిరణ్ జ్యోతి మాట్లాడుతూ కార్గిల్ యుద్ధం భారత యువతకు స్ఫూర్తిదాయకమైన ఘట్టం, దేశానికి సేవ చేయాలనే తపన ప్రతి కేడేట్ కి ఉండాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో నాయభ్ సుబేదార్ మనోజ్ కుమార్, హవల్దార్ శివకుమార్ ను శాలువా, మెమెంటోలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ఏఐఓ బండి శ్రవణ్ కుమార్ ,ఏసిఒ బండి సంపత్ కుమార్, ఎన్ సిసి అధికారిని కెప్టెన్ కిరణ్ జ్యోతి , వివిధ విభాగ అధికారులు, అధ్యాపక బృందం, ఎన్సిసి క్యాడేట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డికి మతిభ్రమిస్తే మెంటల్ ఆసుపత్రి వైద్యులను సంప్రదించాలి

**బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కౌశిక్ పిచ్చి కలలు కంటున్నాడు**

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**జరగబోయే పరిణామాలకు బీఆర్ఎస్ నాయకత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది.**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**కౌశిక్ రెడ్డి వ్యవహారంపై కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు**



కరీంనగర్,జూలై 26(వాయిస్ టుడే): హుజురాబాద్ ఎమ్మెల్యే టిఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేసిన నిరాధార ఆరోపణలను ఖండిస్తూ వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రెస్ మీట్ నిర్వహించి పోలీస్ కమీషనర్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మీద చేసిన నిరాధార ఆరోపణలను జిల్లా కాంగ్రెస్ పక్షాన, జిల్లాకు చెందిన శాసనసభ్యులుగా తీవ్రంగా ఖండిస్తున్నాం.ఫోన్ టాపింగ్ పాల్పడింది, దానిని తెలంగాణకు పరిచయం చేసిందే బిఆర్ఎస్ ప్రభుత్వం.ఫోన్ టాపింగ్ ద్వారా రాజకీయ మంత్రులను,రాజకీయ నాయకులను, సినీ నటుల ఫోన్లను, కాంట్రాక్టర్ల ఫోన్లను హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ఎవరిని వదలకుండా ట్యాప్ చేశారు.టెర్రరిస్టుల నెపంతో ఫోన్ టాపింగ్ కు పాల్పడ్డారు, ప్రభుత్వానికి, కోర్టులకు దొరకకుండా జాగ్రత్తపడి ఆధారాలను, రికార్డులను ధ్వంసం చేశారు.ఏదో విధంగా వార్తల్లో నిలవాలని దురుద్దేశంతో కౌశిక్ రెడ్డి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు .ప్రతి మనిషికి కొన్ని హద్దులు ఉంటాయి,సొంత భార్య ఫోన్లను టాపింగు చేసిన నీచ చరిత్ర బిఆర్ఎస్ నాయకులది,కౌశిక్ రెడ్డికి మతి భ్రమిస్తే మెంటల్ ఆసుపత్రి వెళ్లి వైద్యులను సంప్రదించాలి, పిచ్చి ముదిరితే ప్రజలే నిన్ను తరిమి కొడతారు.నీపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని జైలుకు పంపడం ఖాయం,రేవంత్ రెడ్డి ఆయన జీవితంలో ఎంతో కష్టపడి సామాన్య కార్యకర్త స్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన గొప్ప నేత,కేటీఆర్ ఫామ్ హౌస్ పై డ్రోన్ ఎగురవేశారని రేవంత్ రెడ్డిని14 రోజుల రిమాండ్ పంపారు. రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేసే ముందు ఆధారాలు ఉంటే చూపించాలి, జడ్పిటిసి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు 26 సంవత్సరాల ప్రస్థానంలో ఆయన తన గొప్ప వ్యక్తిత్వంతో ఎదిగినారు తప్ప నీలా లుచ్చా రాజకీయాలు చేయలేదు కెసిఆర్ కేటీఆర్ దగ్గర మార్కులు పొందడానికి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై, నాయకులపై ఆరోపణలు చేస్తున్నాడు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పిచ్చి కలలు కంటున్నాడు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పాడి కౌశిక్ రెడ్డి పిచ్చి కుక్క కరిచినట్లుగా మాట్లాడుతున్నాడు, ఒక ఎమ్మెల్యేగా కాకుండా ఒక వీధి రౌడీలాగా కళ్ళు కాంపౌండ్లో మాట్లాడుకునే చిల్లర వెధవలాగా మాట్లాడుతున్నాడు,కౌశిక్ రెడ్డి వ్యవహారంపై తక్షణమే శాసనసభ స్పీకర్ జోక్యం చేసుకొని ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయవలసిందిగా మేము స్పీకర్ కు సవినయంగా వేడుకుంటున్నాము. స్పీకర్ స్పందించకుంటే అసెంబ్లీ ఎదుట గాంధీ విగ్రహం సాక్షిగా నిరాహార దీక్ష చేయడానికి కూడా వెనకాడము. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల మద్దతుతో కొనసాగుతున్న ముఖ్యమంత్రి పట్ల కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చాలా మంది మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయి. బిఆర్ఎస్ పార్టీకి మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలే చివరి ఎన్నికలు, బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని కౌశిక్ రెడ్డి పగటి కలలు కంటున్నారు, భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో చోటు లేదు. నిరాధార, నిబద్ధతలేని ఆరోపణలు చేయడం కౌశిక్ రెడ్డి మానుకోవాలి. సాక్షాత్తు ఒక ముఖ్యమంత్రి పట్ల ఈ విధంగా మాట్లాడితే నేటి యువతకు ఎలాంటి మెసేజ్ ఇస్తున్నాడో ఒకసారి ఆలోచించాలి.మా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్.ఎస్.యు.ఐ,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ మరియు తెలంగాణ ప్రజానీకం కౌశిక్ రెడ్డి పట్ల తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు,కౌశికి రెడ్డి తన పద్ధతి మార్చుకోకపోతే బట్టలు ఊడదీసి కొట్టవలసి వస్తుంది. ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం.జరగబోయే పరిణామాలకు బిఆర్ఎస్ నాయకత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది.కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరుపట్ల క్రిమినల్ కేస్ పెట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలైన మేము పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తున్నాం అన్నారు. కేవలం 20 సంవత్సరాల లోపల ఏ ముఖ్యమంత్రికి లేని రికార్డు సృష్టించి జెడ్పిటిసిగా,శాసనమండలి సభ్యునిగా,శాసనసభ్యులుగా ఎంపీగా, ముఖ్యమంత్రి హోదా వరకు ఎదిగిన రేవంత్ రెడ్డి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అలాంటి ముఖ్యమంత్రి వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసే విధంగా ఆరోపణలు చేస్తే ఎవరు సహించడానికి సిద్ధంగా లేరు.కౌశిక్ రెడ్డి భాష నడవడిక సభ్య సమాజం తలదించుకునేలా ఉంది.రాజకీయంలో హుందాగా ఉండాలని కెసిఆర్ అన్నారు.మరి ఇప్పుడు కౌశిక్ రెడ్డిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఇలాంటి రాజకీయాలను ప్రోత్సహించ వద్దనుకుంటే వెంటనే కౌశిక్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతున్నాము అన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎంఎల్ఏ ఆరేపెల్లి మోహన్, ఆకారపు భాస్కర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## కొత్తపల్లి మున్సిపాలిటీలో అధ్వాన్నమైన రోడ్లు

**తక్షణమే బాగు చేయించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కోరిన బీజేపీ నేతలు**

**కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటానని సంజయ్ హామీ**

కరీంనగర్ రూరల్, జూలై 26(వాయిస్ టుడే): కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు అధ్వాన్నంగా మారాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక బీజేపీ నేతలు మొరపెట్టుకున్నారు. కొత్తపల్లిలో బీజేపీ సీనియర్ కార్యకర్త మహేందర్ తల్లి చనిపోవడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులతో ముచ్చటించారు. అనంతరం మాజీ మేయర్ సునీల్ రావుతో కలిసి కారులో తిరిగి వస్తుండగా బీజేపీ సీనియర్ నేత వాసాల రమేశ్, కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్,మాజీ కార్పొరేటర్ బండ రమణారెడ్డి ఎదురై కొత్తపల్లిలో రోడ్ల దుస్థితిని పరిశీలించాలని కోరారు. దీంతో వారితో కలిసి బండి సంజయ్ గుంతలు పడి వర్షంతో నిండిన రోడ్లను పరిశీలించారు.ఈ రోడ్లపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు తిరగలేని పరిస్థితి నెలకొందని ఈ సందర్భంగా వాసాల రమేశ్ వాపోయారు.తక్షణమే ఈ రోడ్లను బాగు చేయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు చర్ల బూత్కూర్ లో బీజేపీ సీనియర్ కార్యకర్త రమణారెడ్డి నివాసానికి వెళ్లారు.రమణారెడ్డి తల్లి ఇటీవల మరణించిన నేపథ్యంలో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.

## నూతనంగా నియమితులైన డాక్టర్‌కు సన్మానం



కరీంనగర్, జూలై 26(వాయిస్ టుడే మ్): ఇటీవల కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వైద్య ఆరోగ్య అధికారిగా నియమితులైన డాక్టర్ సుమన్ ను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్ కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుజిత్ కుమార్ మాట్లాడుతూ వర్షా కాలంలో పట్టణంలో వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## జమ్మికుంట రూరల్ లో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**మోదీ కానుకగాటెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్**




జమ్మికుంట జూలై 26 (వాయిస్ టుడే): కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే జమ్మికుంట రూరల్ విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను శనివారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట రూరల్ లో నీ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శనివారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు, బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ,ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గిరవేణి ఐలయ్య యాదవ్ ,మండల కార్యదర్శి సమ్మయ్య , ఇల్లందు రాజమల్లు, బూత్ అధ్యక్షులు గుడ్ల రాజు ,రవి, శ్రీను, రాకేష్ , అలాగే ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య సార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏసీపీ కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందకుంట దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



ఇల్లందకుంట జూలై 26 (వాయిస్ టుడే): హుజురాబాద్ ఏసీపీ మాధవి భర్త, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ DSP జిధుల మహేష్ బాబు ఇటీవల గుండెపోటుతో మరణించగా శనివారం రోజు కరీంనగర్ లోని వారి నివాసం కు వెళ్లి ఏ సి పి కుటుంబాన్ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సలీం, MD లాల్ యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ అనిల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, జూలై 26(వాయిస్ టుడే): పితృ వియోగానికి గురైన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ప్రైమ్ 9 న్యూస్ చానెల్ రిపోర్టర్ సిరిసిల్ల అనిల్ కుమార్ కుటుంబాన్నిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. అనిల్ కుమార్ తండ్రి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అల్గునూరు గ్రామంలోని అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మరణానికి దారితీసిన పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. నర్సయ్య మృతిపై ఆయన తీవ్ర సంతాపం ప్రకటిస్తూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ముక్కిస రత్నాకర్ రెడ్డి, సిరిసిల్ల బాలయ్య ఉన్నారు.



## ఏసిపి మాధవిని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్, జూలై 26(వాయిస్ టుడే): కరీంనగర్ పోలీస్ శిక్షణ కేంద్రం డీఎస్పీగా పనిచేస్తున్న జీదుల మహేశ్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో కరీంనగర్ లోని వారి నివాసానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లి డీఎస్పీ మహేష్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరంఆయన భార్య హుజూరాబాద్ ఏసీపీ మాధవి మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వరసిద్ధి కాలనీ, శ్రీరామ కాలనీ, పార్వతి నగర్ సమస్యలు పరిష్కరించండి

**మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు బిజెపి నాయకుడు మాసం గణేష్ వినతి.**




కరీంనగర్, జూలై 26(వాయిస్ టుడే): కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రస్తుత 39వ డివిజన్ లోని వరసిద్ధి కాలనీ, శ్రీరామ కాలనీ,పార్వతీ నగర్ లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెపి నాయకుడు మాసం గణేష్ కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా ఆయా ప్రాంతాలకు కనీస రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్లు కూడా లేని దయనీయ పరిస్థితి ఉందన్నారు. ముఖ్యంగా శ్రీరామ కాలనీలో కనీసం ట్యాప్ కనెక్షన్లు కూడా లేని పరిస్థితులు ఉన్నాయని తెలిపారు.ప్రస్తుత వానలతో ఇక్కడి ప్రాంతాల్లోని రహదారులన్నీ బురద మయంగా మారి,రాకపోకలు కొనసాగించలేని దుస్థితి ఏర్పడిందన్నారు.వర్షపు నీరు రోడ్ల పైనే నిలవడం,లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇక్కడి ప్రాంతంలో నెలకొన్న ప్రధాన సమస్యలన్నింటిపై దృష్టి పెట్టి పరిష్కరించాలని మాసం గణేష్ ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

## నీచపు ఆరోపణలు కాదు,సాక్ష్యాలతో ఆధారాలు చూపెట్టు: కౌశిక్ ఒడితల ప్రణవ్

**- ఇక నుండి కౌశిక్ రెడ్డి పేరు కచరా రెడ్డి.**

**- మహిళలను అడ్డుపెట్టుకొని గెలిచిన కౌశిక్ రెడ్డి అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడడం సిగ్గు చేటు.**

**- ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు బీఆర్ఎస్ నాయకులే..**

**- హుజూరాబాద్ లో ఎమ్మెల్యే పదవి వదిలేసి హైదరాబాద్‌లలో వాచ్ మెన్ పని చేస్తున్నావా?**



హుజురాబాద్ జూలై 26 (వాయిస్ టుడే) : మహిళలను అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యేగా గెలిచి అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడడం సిగ్గు చేటని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఒడితల ప్రణవ్ అన్నారు. కౌశిక్ రెడ్డి ఆరోపణలు కాదు ఆధారాలు చూపెట్టాలని ఇప్పటికే చాలాసార్లు చెప్పామని ఇకపై కౌశిక్ రెడ్డి పేరు కచరా రెడ్డి గా నామకరణం చేస్తున్నామని అన్నారు, హద్దులు దాటి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని,హుజూరాబాద్ నియోజకవర్గాన్నీ గాలికి వదిలేసి హైదరాబాద్ అపార్ట్మెంట్ లో వాచ్ మెన్ పని చేస్తున్నాడని,ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని,ఈ విషయంపై ఆధారాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు చూపెట్టామని గుర్తు చేశారు.ఫోన్ టాపింగ్ సూత్రధారులు బీఆర్ఎస్ నాయకులేనని కావాలంటే మీ నాయకులను అడిగితే తెలుస్తుందని ప్రణవ్ అన్నారు. తన పేరు కోసం ఇంటివాళ్ళను కూడా ఫోన్ టాపింగ్ లోకి లాగడం కౌశిక్ రెడ్డి నీచ చరిత్రకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రుల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని,బేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేని ఎడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



## డా. నరేష్ కుమార్ గజ్జలకు "మోస్ట్ పాపులర్ వైశ్య మేల్" అవార్డు



హైదరాబాద్,జూలై 26: గచ్చిబౌలిలోని ప్రధాన్ కన్వెన్షన్ లో శనివారం నిర్వహించిన వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ కార్యక్రమంలో టిఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. నరేష్ కుమార్ గజ్జల 2025 సంవత్సరానికి "మోస్ట్ పాపులర్ వైశ్య మేల్" అవార్డును అందుకున్నారు. వైశ్య సమాజంలో విశిష్ట ప్రతిష్ఠ కలిగిన ఈ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఎమ్మాడి ఆవిష్కరించారు. నిష్పక్షపాతమైన, నాణ్యత ఆధారిత ఓటింగ్ విధానం ద్వారా విజేతలను ఎంపిక చేశారు, ఇది ప్రజాభిప్రాయానికి నిఖార్సైన అద్దంపట్టే విధంగా సాగింది. డా. నరేష్ న్యూరోసర్జరీ రంగంలో చేసిన విశేష సేవలు, రోగుల పట్ల ఆయన చూపిన మానవత్వం, కమ్యూనిటీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఆయన కృషి ఈ అవార్డు అందుకోడానికి ప్రధాన కారణాలయ్యాయి. ఈ గౌరవాన్ని టిఎక్స్ హాస్పిటల్స్ గర్వంగా పంచుకుంటోంది, ఎందుకంటే డా. నరేష్ మా సంస్థకు చెందిన వారు. తన వైశ్య సమాజంలో ఉత్తమ వైద్యుడిగా గుర్తింపు పొందడం మాకెంతో గర్వకారణం. ఇది ఆయన చికిత్సా నైపుణ్యం, మానవీయ సేవాభావం, కమ్యూనిటీకి ఇచ్చిన విలువైన కృషికి నిదర్శనంగా నిలిచిందని ఆస్పత్రి యాజమాన్యం ప్రకటించింది. ఈ అవార్డ్స్ కు సుమధుర ఫౌండేషన్ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించింది. అదేవిధంగా మణేపల్లి జ్యువెల్లర్స్, వాసవి కన్స్ట్రక్షన్స్ , ఓ ఎం ఎస్ వ్యవస్థాపకులు వంటి ప్రముఖ వ్యాపారవేత్తల మద్దతుతో ఈ కార్యక్రమం మరింత ఘనతను సంతరించుకుంది. ఈ కార్యక్రమం వైశ్య సమాజపు ప్రతిభ, విశ్వాసం, మరియు పరంపరల విలువలకు అద్దం పట్టేలా అత్యంత అర్థవంతంగా కొనసాగింది.



## డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్‌ను అభినందించిన ఎస్పీ రోహిత్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 26: మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందులకు గాను దుమ్ముగూడెం సిఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.అశోక్ కి డిఎస్పీగా పదోన్నతిని కల్పిస్తూ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ని ఎస్పీ కార్యాలయంలో ఈ రోజు ఇన్స్పెక్టర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు.డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్ ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



## చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా బి వెంకన్న

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 26: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న ఐ ఆర్ టి ఎస్ సింగరేణి ప్రధాన కార్యాలయానికి ఈరోజు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని శాఖల జనరల్ మేనేజర్లను హెచ్ ఓ డి అధికారులను వారి యొక్క విధులను , సింగరేణి సంస్థ యొక్క పనితీరు మొదలగు తదితర అంశాలపై వారు అందరిని అడిగి సంస్థ అభివృద్ధికి అందరం కలిసి పని చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని డిపార్ట్మెంట్ల జనరల్ మేనేజర్లు అధికారులు పాల్గొనడం జరిగింది.

# ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి - ముఖ్యమంత్రి మరియు మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు




జమ్మికుంట జూలై 26 (వాయిస్ టుడే): శనివారం రోజు జమ్మికుంట పట్టణ & మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిన్న హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మరియు మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పాడి కౌశిక్ రెడ్డి పై చర్య తీసుకోవాలని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ కి దరఖాస్తు ఇచ్చారు. అలాగే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో దేశిని కోటి & సుంకరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల ఫోన్ ట్రాప్ చేస్తున్నాడని క్యాబినెట్ మీటింగ్ జరగకుండా ఢిల్లీలో పంచాయతీ జరుగుతుందని ఆధారాలు లేని ఆరోపణలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మంత్రులను కాంగ్రెస్ పార్టీని బదనం చేస్తున్నాడని తన ఆరోపణలు ఎంత మాత్రం నిజం లేదు, కౌశిక్ రెడ్డి పేపర్లలో, టీవీలలో హైలెట్ కావడం కోసమే ఇలాంటి పదాలను వాడుతున్నాడని తెలంగాణ రాష్ట్రంలో 119 మంది శాసనసభ్యులు ఉంటే పాడి కౌశిక్ రెడ్డి ఒక్కడే ఎంత చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు, 118 మంది శాసనసభ్యులందరు ఎంతో హుందాగా ఉంటున్నారు అన్నారు. కేవలం కౌశిక్ రెడ్డి ఒక్కడే ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు .ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి ఈ ప్రాంతాన్ని పట్టించుకోకుండా కేవలం కేసీఆర్ కుటుంబానికి బానిసగా బతుకుతున్నాడని ఈ ప్రాంతంలో ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు గారు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల సమస్యలు పట్టించుకుంటూ ఇన్చార్జి మంత్రి కోటాలో వచ్చే నిధులను ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుంటే గెలిసిన ఎమ్మెల్యే ఈ ప్రాంతాన్ని మరిచిపోయి కేవలం ఆర్భాటాలకు ప్రెస్సుల ఐలెట్ కావడం కోసం పేపర్లో రావడం కోసం పాకులాడుతున్నాడు. ముఖ్యమంత్రి పైన & మంత్రుల పైన మా కాంగ్రెస్ పార్టీ పైన అనుచిత వాక్యాలు చేస్తే ఈ ప్రాంతంలో మేము తిరగనియ్యమని సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి . మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, పొనగంటి మల్లయ్య. గూడెపు సారంగపాణి. మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. ఎలగందుల స్వరూప శ్రీహరి. శ్రీపతి నరేష్ పిట్టల శ్వేత రమేష్. పొనగంటి సారంగం. కుతాడి రాజన్న. రవి కంటి రాజు. సీనియర్ కాంగ్రెస్కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి మంద అశోక్ ఆడెపు కిరణ్ పాతకాల అనిల్ లింగారావు ఎండి సలీం పిడుగు భాగ్య లక్ష్మి యువజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ . కమలాకర్ సుధాకర్ కోరపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి దొగ్గల భాస్కర్ అశోక్ శంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## జడ్చర్ల ఆల్ఫా హెూటల్ యజమానిపై 5,000 జరిమానా



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జులై 26 : జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని నేతాజీ చౌరస్తాలో గల అల్ఫా హెూటల్ లో పరిశుభ్రత పాటించినందుకు నిర్వాహకుడు గోరేటి సూరికి జడ్చర్ల మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్ 5000 రూపాయలు జరిమానా విధించారు. ఆయన కథనం మేరకు వివరాలు ప్రకారం ఉన్నాయి. పట్టణంలో టీ కొట్టు వ్యాపారం నిర్వహిస్తున్న సూరి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, పరిశుభ్రత లేకుండా, అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారుచేసి జనాలకు విక్రయిస్తుండడంతో మున్సిపల్ అధికారులు తనిఖీ నిర్వహించి జరిమానా విధించి, మొదటి హెచ్చరిక జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో ఆహార పదార్థాలు తయారు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న హెూటల్ యజమాన్యాలు, రాబోయే వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలను రోగాల బారిన కాపాడాలి పత్రి కాముఖంగా సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కృష్ణారెడ్డి, సానిటరి జవాన్ ప్రకాష్ తదితరులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 26: శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా మాజీ సైనికులకు ఘన సన్మానం



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-26వాయిస్ టుడే : సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఐపీఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భారత విశ్రాంత మాజీ సైనికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, పంతొమ్మిది వందల తొంభై తొమ్మిది లో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం పాకిస్తాన్ దళాలను ఓడించి, పరుగులు పెట్టించి కార్గిల్ లోని ఎత్తైన స్థావరాలను తిరిగి స్వాధీనం చేసుకున్న భారత సైన్యం అసమాన ధైర్యాన్ని, త్యాగానికి గుర్తుగా ప్రతి ఏటా జూలై ఇరవై ఆరవ తేదీన కార్గిల్ విజయ్ దివస్ గా దేశమంతా ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. దేశ రక్షణ కోసం అహర్నిశలు, అంకిత భావంతో కృషి చేస్తున్న భారత వీర సైనికుల త్యాగాలకు సంఘీభావం తెలుపుతూ, విశ్రాంత మాజీ సైనికులు జూపల్లి దామోదర్ రావు, వేములవాడ నారాయణ, పిట్టల వెంకటస్వామి, గుర్రం సదానందం గౌడ్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

అనంతరం మాజీ సైనికులు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ తమ సేవలను గుర్తించి సన్మానించినందుకు సంతోషిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, క్లబ్ ఉపాధ్యక్షులు పూసాల సాంబమూర్తి, కన్న రమేష్ గౌడ్ లు పాల్గొన్నారు..



## పరిసరాల పరిశుభ్రత అందరు బాధ్యత

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జులై-26వాయిస్ టుడే: వందవరోజుల ప్రణాళికలో భాగంగా శనివారం స్థానిక పన్నెండు వార్డులో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త గురించి అవగాహన కల్పిస్తూ వేరు చేసిన తడి చెత్తను పొడి చెత్తను ప్రజలు విధిగా మునిసిపల్ వాహనాలకు సిబ్బందికి ఇవ్వాలని అలాగే వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధుల నుండి ప్రజల జాగ్రత్తగా ఉండాలని, వర్షాకాలంలో ఎటువంటి సమస్యలు ఉన్న మున్సిపల్ సిబ్బందికి తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ కుమారస్వామి సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు బిల్ కలెక్టర్ కృష్ణ, రాజు శ్రావణ్ కుమార్ వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వివేకానంద కళాశాల విద్యార్థి ఎంపిక

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జులై-26వాయిస్ టుడే: రామగుండం పట్టణంలోని ఈ నెల పంతొమ్మిదవ తేదీన జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల మైదానంలో జరిగిన పెద్దపల్లి జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలో అండర్ పదహారు సంవత్సరాల విభాగంలో నాలుగు వందల మీటర్ల పరుగు పందెంలో వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థి జె మనోజ్ కుమార్ అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి విద్యార్థి, ఆగస్టు మూడవ తేదీన వరంగల్ లో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.విద్యార్థి ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికుమార్ హర్షం వ్యక్తం చేసి, మనోజ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద విద్యాసంస్థల డైరెక్టర్ బి.రవికుమార్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రజిత వ్యాయామ ఉపాధ్యాయులు, ఇక్బాల్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.




# క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

**ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు సకాలంలో పూర్తి చేయాలి.**

**వర్షాకాలంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలి.**

**ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 26: ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను సకాలంలో పూర్తి చేయాలని, పనులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రెడ్డి అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దిశా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత అక్టోబర్లో నిర్వహించిన దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పనుల పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతంలో తీసుకున్న నిర్ణయాలు తప్పకుండా అమలు చేయాలని పనులను త్వరితగతను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, పాము కాటు గురి అయ్యే వారికి కావలసిన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని పట్వారి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా అవసరమైన సిబ్బందిని నియమించాలని అన్నారు. గుండాల మండలం లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచాలన్నారు. సీజనల్ వ్యాధులు అయినటువంటి మలేరియా,డెంగ్యూ, అతి సార ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

నేషనల్ హైవే ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్ల నిర్మాణం పై అధికారులు సరైన నివేదికలు ఇవ్వకుండా పనులు జాప్యం చేయడంపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు తగిన సమాచారం అందించాలని దాని ద్వారా పనులు త్వరితగతిన పూర్తి చేయగలమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రెడ్డి పనులు పూర్తి చేయడంలో విఫలమైన కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్ట్ పెట్టాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను త్వరితగతిన తొలగించి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీలో వృద్ధులు వేలిముద్రలు పడకుండా ఇబ్బందులకు గురవుతున్నారని, కావున ప్రతి ఒక్క రేషన్ షాప్ నందు కౌంటర్లు ఏర్పాటు చేసి రేషన్ కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం చేయడం ద్వారా బియ్యం పంపిణీ చేయాలని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ ద్వారా రేషన్ కార్డుల సంఖ్య పెరిగిందని దానికి అనుగుణంగా రేషన్ షాపులను పెంచాలని దాని ద్వారా నిరుద్యోగులకు అవకాశం దొరుకుతుంది అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు మంజూరులో అలసత్వం ప్రదర్శిస్తే వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిధులు మంజూరు చేయడంలో క్షేత్రస్థాయిలో ఆధార్ నెంబర్లు తప్పుగా నమోదు చేయడం వలన కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షలో భాగంగా రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఉపాధి హామీ పథకం, ఇంజనీరింగ్ తదితర శాఖల ద్వారా చేపడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై చర్చించారు. పాఠశాలలో ప్రహరీ గోడల నిర్మాణం ఎక్కడైతే అవసరం ఉన్నదో అక్కడ నూతన పద్ధతి ద్వారా మట్టి ఇటుకలతో ప్రహరీ గోడలు నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఆర్టికల్ 279 ద్వారా భవన నిర్మాణాలు, అదనపు తరగతి గదులు, రోడ్లు మంజూరు వంటి ప్రతిపాదనను అందజేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్ , భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

**ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన**




నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 26: నిర్మల్ జిల్లా దిల్వార్పూర్ మండలంలో సిర్గాపూర్ గ్రామంలోని ఫెయిర్లర్ పాఠశాలలో ఈరోజు కార్గిల్ విజయ్ దివస్ ని ఘనంగా నిర్వహించడం జరిగింది 26 జూలై 1999లో జరిగిన కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు అమరవీరులను స్మరించుకొని నివాళులర్పించడం జరిగింది ఉపన్యాసాలతో నృత్య ప్రదర్శనలతో ఆనాటి సన్నివేశాలను కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. కార్గిల్ గడ్డపై జరిగిన అమరవీరుల ను స్మరించుకున్నాడంతో పాటు అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు సైన్యంలో భారతీయ జవాన్లు పోరాడిన తీరు వర్ణాందితమని శత్రుదేశాలను మట్టు పెట్టడంలో సైన్యం ఎప్పుడు ముందుంటుందని దేశ ప్రతిష్టను దేశాన్ని ఎల్లవేళలా కాపాడే సైనికులను స్మరించుకోవడం ఆనందదాయకంగా ఉందని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేవీ నరసింహారెడ్డి విద్యార్థిని విద్యార్థులకు ఆరోజు జరిగినటువంటి మన సైనికుల విరోచిత పోరాటాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల నుంచి విద్యార్థులు సైన్యంలోకి వెళ్లాలని దేశ భద్రతను భావి భారత పౌరులుగా తమ వంతు బాధ్యతలు దేశానికి అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# సింగారంలో భారతరత్న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ





బయ్యారం, (వాయిస్ టుడే ప్రతినిధి) జులై 26 : దేశ ప్రజలందరూ గర్వించదగ్గ గొప్ప రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ భారతరత్న అని,ప్రజల చిరకాల వాంఛ అయిన స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. అంబేద్కర్ అందరివాడు అని,ఆయన ఒక కులానికో,వర్గానికో పరిమితం కాదని, మహా నాయకుడని కొనియాడారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎంపీ రవిచంద్ర మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య,మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ,శంకర్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ తదితరులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,పూలుజల్లి, కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,మా స్వగ్రామం ఇనుగుర్తిలో నెలకొల్పిన మహనీయులు అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని గత నెల 3వతేదీన,ఇప్పుడిక్కడ ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించే భాగ్యం కలుగడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యుడైన అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా గొప్పగా అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రం సచివాలయాన్ని అద్భుతంగా నిర్మించి, దానికి భారతరత్న అంబేద్కర్ పేరు పెట్టారని, పార్లమెంట్ నూతన భవనానికి కూడా అదే నామకరణం చేయాలని కేసీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున సచివాలయానికి సమీపాన 125 అడుగుల విగ్రహాన్ని కేసీఆర్ నెలకొల్పి అంబేద్కర్ పట్ల తనకున్న గౌరవభావాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ పేరిట 20లక్షల చొప్పున ఉచితంగా అందజేసి ఎస్సీ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని ఎంపీ వద్దిరాజు వివరించారు. అంబేద్కర్, కేసీఆర్ ల కీర్తి ప్రతిష్టలు సూర్యచంద్రులు ఉన్నంత కాలం ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచి ఉంటాయని ఎంపీ రవిచంద్ర వివరించారు. కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రైతుబంధు, ఎస్సీల అభ్యున్నతికి దళితబంధు పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధును 12లక్షలకు పెంచుతామని ఎన్నికల సమయంలో హామీనిచ్చి, అధికారంలోకి వచ్చాక పూర్తిగా రద్దు చేసిందన్నారు. అలవికాని 432 వాగ్దానాలు చేసి కాంగ్రెస్ అధికారం చేపట్టిందని,వాటిలో ఇప్పుడు ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోవడంతో ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని ఎంపీ రవిచంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో దళితుడైన బీఆర్ఎస్ నాయకుడు సాయిలును పోలీసులు కొడితే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారింట్లో భోజనం చేసి కొండంత ధైర్యాన్నిచ్చారన్నారు. అధికారం అనేది శాశ్వతం కాదని, మూడేళ్లలో తిరిగి

బీఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యమని స్పష్టం చేస్తూ.. ఈ సత్యాన్ని కాంగ్రెస్ నాయకులు, అధికారులు,పోలీసులు గ్రహించి మసులుకోవడం మంచిదని ఎంపీ వద్దిరాజు హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు మహిళలు బొట్టు పెట్టి మంగళహారతులతో స్వాగతం పలికారు, గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రవిచంద్ర, డాక్టర్ రాజయ్య,శంకర్ నాయక్, హరిప్రియ, రాజేందర్, మహబూబాబాద్ జిల్లా మాజీ జేడీప్ చైర్ పర్సన్ ఆంగోతు బిందు,విగ్రహదాత గోపీ, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు తాతా గణేష్ తదితరులు చేయిచేయి కలిపి ప్రజలకు అభివాదం చేశారు. "జై తెలంగాణ జైజై తెలంగాణ","జై భీమ్ జైజై భీమ్","సాధిద్దాం సాధిద్దాం అంబేద్కర్ ఆశయాలు సాధిద్దాం","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"అనే నినాదాలు హోరెత్తాయి.

## విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

**ఆర్మీ కమాండర్ భరత్ భూషణ్**



హుజూర్‌నగర్ జూలై 26( వాయిస్ టుడే ప్రతినిధి)బీ విద్యార్థులు చిన్ననాటి నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఆర్మీ కమాండర్ భరత్ భూషణ్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో శనివారం ఇన్వెస్టిచర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. నూతన విద్యా సంవత్సరానికి నాయకత్వ బాధ్యతలు చేపట్టే విద్యార్థులకు అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా భరత్ భూషణ్ మాట్లాడుతూ నాయకత్వం అనేది హోదా కంటే బాధ్యతకే ఎక్కువ ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. విద్యార్థులు బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని ఆశిస్తున్నాని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సంగీత,నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్.ఓ,డీసీ ప్రకాష్, ప్రిన్సిపల్ మురుగన్ పిళ్లే,ఎస్ ,ఉపాధ్యాయులు హైమావతి ,అరుణకుమారి, అనూష, వందన ,ఝాన్సీ, కృష్ణకుమారి, విద్య,స్రవంతి, జ్యోతి, సంధ్య,నాగరాజు ,బాలకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.




## భరతమాత సిగలో ఎర్రని గులాబీలై వికసించిన అమరలు

రాయికల్( వాయిస్ టుడే): భరతమాత తలపై మెరిసే మంచు కిరీటం కాశ్మీర్, కాశ్మీర్ కోసం కయ్యానికి కాలు దువ్విన పాకిస్తాన్ ను ఓడించి భరతమాత సిగలో ఎర్రని గులాబీలై వికసించిన అమర జవానులకు నివాళులు అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు. శనివారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా వీర సైనికులకు పట్టణంలోని భరతమాత చౌక్ వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, కోశాధికారి బె క్కం తిరుపతి,ఉపాధ్యక్షులు వాసం స్వామి, క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కాటి పెల్లి రామ్ రెడ్డి,కొయ్యేడి మహిపాల్,వాసం ప్రసాద్,కళ్యాణ్,వెంకట్ రెడ్డి, సుదవేణి మురళి గౌడ్,ఆడెపు రాంప్రసాద్,బొమ్మ కంటి నవీన్, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న యుద్ధ విన్యాసాలు

**ఘనంగా కార్గిల్ విజయ్ దివస్**

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జులై 26: నిర్మల్ జిల్లా భైంసా పట్టణలోని ఆల్ఫోర్స్ హై స్కూల్ లో కార్గిల్ విజయ్ దివస్ ని ఘనంగా నిర్వహించారు. 1999 వ సంవత్సరంలో జరిగిన భారత్ మరియు పాకిస్తాన్ యుద్ధంలో భారత్ విజయం సాధించినందుకు ఆ యుద్ధంలో అమరులైన సైనికులకు గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్ ని జరుపుకుంటారు. కార్గిల్ యుద్ధంలో అమరులైన భారత సైనికులకి నివాళులు అర్పించారు. పలువురు విద్యార్థులు సైనికుల దుస్తులు ధరించి అమరులైన సైనికులకు వందనం చేశారు. యుద్ధం యొక్క ప్రావీణ్యత సైనికుల గొప్పతనం గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. దేశంలో సైనికుల యొక్క ఆవశ్యకత ను విద్యార్థులకు తెలపడంతో పాటు రాబోయే రోజుల్లో దేశం పట్ల సేవలు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు

